తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
ఆదివారం 02 ఫిబ్రవరి 2025
పేజీలు-20

# పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం కావాలి





# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ

2

# తన భర్త మృతికి vr ఆసుపత్రి నిర్లక్ష్య వైద్యం మే కారణం



సికింద్రాబాద్ /ఫిబ్రవరి .. 1(ప్రజా జ్యోతి )

జనవరి 25 న బోయినపల్లి లోని వీఆర్ ఆసుపత్రిలో మృతి చెందిన మధుసూదన్ గౌడ్ మృతికి ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని మృతుడి భార్య మాధురి కూతురు శ్రీజ. విలపిస్తూ తెలిపారు . ఈ సందర్భాంగా శనివారం కుటుంబసభ్యులు , మృతి భార్య మాధురి, కూతురు , %ఎతీజూం% నాయకుల తో కలిసి బోయినపల్లి సీతారాంపురం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు, ఈసందర్భంగా మాధురి కుటుంభం సభ్యులు మాట్లాడుతూ .... తన భర్త మరణించి వారం రోజులు గడుస్తున్న నేపథ్యంలో తమకు ప్రభుత్వం, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కడుపునొప్పి సమస్యతో ఆసుపత్రిలో చేరిన తన భర్తకు - మిగతా2లో

# జీతాల కోసం 1962 సిబ్బంది పడిగాపులు

పశు సంచార వైద్య సేవల సిబ్బందికి వేతనాలు లేక పడి గాపులు కాస్తున్నారు. పశు వులకు మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో 2017లో పశు సంచార వైద్య సేవల (1962 అంబులెన్స్)ను ప్రారంభించారు. జిల్లాలోని చేవెళ్ల నియోజకవర్గానికి ఒక అంబులెన్స్ కేటాయించారు. ఇందులో డాక్టర్, సహాయకులు, డ్రైవర్, హెల్పర్ విధులు నిర్వర్తిస్తున్నారు.రైతులు 1962 నంబర్కు కాల్ చేసిన వెంటనే.. అంబులెన్స్ అక్కడకు వెళ్లి పశువులకు వైద్యం అందిస్తారు.



# తన భర్త మృతికి vr ఆసుపత్రి నిర్లక్ష్య వైద్యం మే కారణం ..

-మొదటిపేజీ తరువాయి

వైద్యులు సరైన వైద్యం అందించకపోవడం మూలంగానే ఆయన మృత్యువాత పడ్డట్లు మధుసూదన్ గౌడ్ భార్య మాధురి బాధను వ్యక్తం చేసింది . తన భర్తను %జతీ% ఆసుపత్రిలో చేర్పిన రాత్రి నుండి చూడనివ్వకుండా వైద్యులు తనను నిలువరించారని పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యుల చికిత్స విషయంలో అనుమానం వచ్చి వేరే ఆసుపత్రిలో చేర్పిస్తామని చెప్పినప్పటికీ చికిత్స ఇస్తున్నట్లు నమ్మ బలికినట్లు తెలిపారు .తమ కుటుంబానికి ఆధారమైన తన భర్త మరణం తీవ్రంగా కలచివేసిందని వాపోయారు. న కుటుంబ పోషణ భారమైందని, కూతురు విద్యతోపాటు ఆమె వివాహం చేయాల్సి ఉందని ఖర్చులు కూడా భారమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తన కూతురుకు తనకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇలాంటి ఆసుపత్రుల పై ప్రభుత్వం, వైద్యరోగ్య శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**బాధితులకు అండగా నిలిచిన తెలంగాణ ఎంఆర్పిఎస్ నాయకులు**

ఇటీవల వీఆర్ హాస్పిటల్ లో మృతి చెందిన మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ ఎంఆర్పిఎస్ నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి అండగా నిలిచారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ తాము వారి పక్షాన పోరాడుతామని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యమే మధుసూదన్ గౌడ్ మృతికి కారణమని, హోమియోపతి వైద్యుడి తో వైద్యం చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నకిలీ డాక్టర్ ఇచ్చిన ఇంజెక్షన్ తోనే మృతిచెందాడని అనుమానాలు వున్నాయి అని ఆరోపించారు ఇదే అంశంపై మేడ్చల్ వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి ఫిర్యాదు చేసినట్లు ఇలాంటి ఆసుపత్రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల ప్రాణాలు రక్షించాల్సిన బాధ్యత వైద్యారోగ్య శాఖ అధికారులతో పాటు ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. బోర్డు అధికారులు కూడా చోర చూపి %జతీ% ఆసుపత్రి పైన చెర్యలు తీసుకుని ఆసుపత్రిని సీజ్ చేసి మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు ఆసుపత్రి పైన్ చెర్యలు తీసుకోకపోతే మూడు రోజులలో ఉద్యమించల్సి వస్తుందని హెచ్చరించారు కార్యక్రమం లో మృతుడి కుటుంబ సభ్యులు శివ శంకర్ గౌడ్.రోహన్ గౌడ్. అఖిల్ గౌడ్. అభిషేక్ గౌడ్ .. శ్రీనివాస్ గౌడ్.తదితరులు పాల్గున్నారు

# ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ -చీఎ విజయవంతం.

**కమిషనరేట్ లో 88 మంది బాలలకు విముక్తి..**

**గోదావరిఖని :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమిషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-చీఎ కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం గా ముగిసిందని రామగుండము పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమిషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో ×కమిషనరేట్ పరిధిలో 88 మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో బాలురు-11, బాలికలు - 03 మొత్తం మంది - 14, మరియు 02 కేసులు నమోదు చేసి 04 బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగినది. మంచిర్యాల జిల్లా పరిధిలో బాలురు-55, బాలికలు - 19 మొత్తం మంది-74 మంది మరియు 01 కేసు నమోదు చేసి 02 బాలకార్మికులని బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి మరియు డైల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

# సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

**ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రాంబల్ నాయక్ డిమాండ్**

**గోర్ బోలి భాషను అసెంబ్లీలో తీర్మానించాలి**

**షాద్ నగర్ పట్టణంలో ఎల్ హెచ్ పీఎస్ దీక్ష**




సేవాలాల్ మహరాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్.పి.ఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా నిర్వహించిన ఒకరోజు దీక్షలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి మిట్టు నాయక్, మోహన్ నాయక్ లక్ష్మణ్ నాయక్ హనీయా నాయక్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంబల్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో 12 కొట్ల జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15న దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో దీనికి తీర్మానం ప్రవేశపెట్టి తద్వారా ఢిల్లీలో కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. బంజారా జాతి వారు 29 రాష్ట్రాలలో లంబాడ భాషలో మాట్లాడగా వారిని ఏకం చేసి బంజారాల సమాజాభివృద్ధికి కృషిచేసిన సేవాలాల్ మహరాజ్ సేవలు మరువలేనివన్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహరాజ్ ఆలయాల వద్ద సాంప్రదాయాలతో పెద్ద ఎత్తున మహా బోగ్ బండార్ పూజలను నిర్వహించుకుంటారని, అట్టి రోజును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ఆచరిస్తూ గోర్ బోలి భాషను మాట్లాడుతున్న 12 కోట్ల మంది గిరిజనులకు న్యాయం జరిగేలా ఈ భాషను అధికారికంగా చూడాలని అన్నారు. కేవలం గోవాలో 30 లక్షల మంది మాట్లాడే కొంకిణి భాషను అధికారికంగా ప్రకటించారని మరి 12 కోట్ల జనాభా గల గిరిజన భాషను కూడా రాజ్యాంగంలో చేర్చాలని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేసిందని గుర్తు చేశారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

మెదక్ (ప్రజాజ్యోతి ), ఫిబ్రవరి-01: శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో లిరాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ , మెదక్ జిల్లాలో ఎన్నికల నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ అధికారి మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మొండిచెయ్యి : హరీష్ రావు

**సిద్దిపేట :** కేంద్ర బడ్జెట్ పై మాజీ ఆర్థికమంత్రి హరీష్ రావు స్పందించారు.దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. కానీ దేశమంటే కొన్ని రాష్ట్రాలు కాదోయ్ దేశమంటే 28 రాష్ట్రాలోయ్ అన్న సంగతి గుర్తుపెట్టుకోవాలి. కేంద్ర బడ్జెట్ తుంగలో తొక్కేలా ఉంది. దేశానికి 5.1 జీడీపీ ఇచ్చి దేశాన్ని తెలంగాణ పోషిస్తుంది. కానీ పోయినసారి ఆంధ్రకు, ఈసారి బీహార్ కి బడ్జెట్ లో పెద్దపీట వేసి తెలంగాణకి మొండిచేయి చూపారు. బడేభాయ్ అని ప్రధాని మోడీని సీఎం రేవంత్ మెచ్చుకుంటున్నారు. కానీ బడేభాయ్ ఈ చోటే భాయ్ ని పట్టించుకోవడం లేదు. ముప్పై సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ 30 రూపాయలు కూడా రాష్ట్రానికి తేలేదు. కాంగ్రెస్ ఎంపీలు 8 మంది, బీజేపీ ఎంపీలు 8 మంది కలిసి రాష్ట్రానికి గుండు సున్నా తెచ్చారు.

## రోడ్లు మరియు డ్రైనేజీ శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబవరి 1(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ మిథిల నగర్ మరియు ఆర్ .కే లేఔట్ లోని విష్ణు ప్రియ ఎనక్లేవ్ లో సీసీ రోడ్ మరియు డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 12,00,000 రూ మరియు డ్రైనేజీ నిర్మాణానికి 63,00,000 రూ మంజూరు చేయించి శంకు స్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, న్. ఎం. సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండి .లాయక్, ఖాజా, అజయ్, హరి కృష్ణ రెడ్డి, సంతోష్, అనిల్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిర కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ ఫిబవరి 1(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్.రెడ్డి నగర్‌లో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కాలనీ వాసులు ప్రతి ఒక్కరు ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని సధ్వినియోగ పరచుకోవాలని కాలనీ వాసులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు సంపత్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, సతీష్ చక్రవర్తి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఊరటనిచ్చే బడ్జెట్

**– తపస్ పరిగి మండల అధ్యక్షులు మధు సూదన్, ప్రధాన కార్యదర్శి సాయిబాబా**





**పరిగి, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):**

సగటు వేతన జీవులు ఎన్నో సంవత్సరాల నుండి వేచిచూస్తున్నా ఆదాయపు పన్ను మినహాయింపు ఈ బడ్జెట్లో ప్రకటించడం ఆహ్వానించ దగ్గ విషయం అని తపస్ పరిగి మండల అధ్యక్షులు మధు సూదన్, ప్రధాన కార్యదర్శి సాయిబాబా ఒ పత్రిక ప్రకటనలో పేర్కొ న్నారు. గతంలో సంవత్సరానికి ఏడు లక్షల వరకు ఉంటే ఆదాయ పన్ను మినహాయింపును పొందితే నేడు ప్రకటించిన బడ్జెట్లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్నవారు కూడా ఆదాయ పన్ను నుండి ఉపశమనం కలిగించే విధంగా ప్రకటించడం ఉద్యోగ ఉపాధ్యాయులకు సగటు వేతన జీవులకు ఎంతో సంతోషం కలిగిస్తుందని అన్నారు. ఇంతకుముందు 12 లక్షల ఆదాయం ఉన్నవారు సుమారుగా 80 వేల రూపాయల ఆదాయ పన్ను చెల్లించే వాళ్లు కానీ ప్రస్తుత బడ్జెట్లో ఆదాయ పన్ను చెల్లించవలసిన అవసరం లేదని, ఉద్యోగుల్లో సుమారుగా 75 శాతం వరకు సంవత్స రానికి 12 లక్షల ఆదాయంలోపే ఉన్నవారు ఉన్నారని తెలిపారు. గరిష్టం గా ఉద్యోగ ఉపాధ్యాయుల అందరికీ ఈ పన్ను విధానము ఎంతో ఉప యోగకరంగా ఉందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వికారాబాద్ జిల్లా శాఖ తరపున బడ్జెట్ ను ఆహ్వానిస్తూ కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వసంత పంచమి ఉత్సవాలను జయప్రదం చేయాలి శ్రీ జోగులాంబ సేవా సమితి






**అలంపూర్, ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి) :**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో వెలసిన జోగులాంబ దేవి వసంత పంచమి ఉత్సవాలను జయప్రదం చేయాలని శ్రీ జోగులాంబ దేవి సేవాసమితి భక్తులను కోరారు. ఈనెల మూడో తేదీన కన్నుల పండుగగా భారీ ఊరేగింపు ఉంటుందన్నారు. అలంపూర్ పట్టణంలోని టూరిజం అతిథి గృహంలో జోగులాంబ సేవా సమితి అధ్యక్షులు బండి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో బండి శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యక్షులు వెంకన్న బాబు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ జితేందర్ గౌడ్, రైతు సంఘం నాయకులు వెంకటనారాయణ రెడ్డి, నాగార్జున రెడ్డి, వివేకానంద యూత్ అధ్యక్షులు బుజ్జి యాదవ్, కార్యదర్శి సంజీవ నాయుడు, ఆర్యవైశ్య సంఘం నాయకులు రమేష్ గుప్తా, బండి శివకుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ జోగులాంబ దేవి వసంత పంచమి ఉత్సవాలను సేవా సమితి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా సొంతంగా జోగులాంబ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, ఆలయ అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఆలయానికి కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న వసంత పంచమి ఉత్సవాలకు ప్రభుత్వం సహకరించడం లేదన్నారు. 6000 మంది భక్తులకు కేకే సత్యం ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అధికార పార్టీ నాయకులే ఈవో పై అవినీతి ఆరోపణలు చేసిన, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆలయాల ప్రభావం తగ్గించే విధంగా పత్రికల్లో ప్రకటనలు ఇవ్వకూడదని, ఏవైనా తప్పు జరిగి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల నుండి వచ్చే భక్తులకు, ప్రజలకు సమాచారం ఇచ్చి ఈ ఉత్సవాల్లో పాలుపంచుకునే విధంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల మూడో తేదీ ఉదయం 9 గంటల నుండి శ్రీ గంటలేశ్వర స్వామి ఆలయం నుండి ఊరేగింపు ప్రారంభమవుతుందన్నారు. ఈ ఊరేగింపు లో అమ్మవార్ల స్వరూపాలు, శివసత్తులు, మహిళా భక్తులు కలశాలతో ఊరేగింపులో అధికంగా పాల్గొంటున్నట్లు తెలిపారు. ఊరేగింపు అనం తరం అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పించి దర్శించుకు నేందుకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. జోగులాంబ జాతరగా పిలువబడే వసంత పంచమి ఉత్సవాలకు ప్రముఖులు, ప్రజలు, భక్తులు, అధి కారులు సహకరించాలని కోరారు. ఆలయాలకు సంబంధించిన అభివృద్ధి పనుల తో పాటు అలంపూర్ పట్టణంలో ఉపయోగపడే పనుల విషయం లో తమ వంతు కృషి చేస్తామని జోగులాంబ సేవా సమితి అధ్యక్షులు బండి శ్రీనివాసులు తెలిపారు. సమావేశంలో మాధవి శీను మాత, నాయకులు నాగ మల్లయ్య, రంగస్వామి, సుంకన్న, నారాయణ, ఈశ్వరయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానించిన దేవస్థాన కమిటీ సభ్యులు

**కుత్బుల్లాపూర్ ఫిబవరి 1(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మరియు కూన శ్రీనివాస్ గౌడ్ శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు శ్రీవారి బ్రహ్మోత్సవాల జాతరకు ఆహ్వానాన్ని అందజేశారు. అనంతరం వారి ఆహ్వానాన్నీ స్వీకరించి.. గుడికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు ఠాకూర్ రాజేందర్ సింగ్, లక్ష్మణ్, పి బలరాం, మురళి గౌడ్, లింగం గౌడ్, శ్రీరాము గౌడ్ గార్లతోపాటు తదితరులు పాల్గొన్నారు..



# జీతాల కోసం 1962 సిబ్బంది పడిగాపులు

- ప్రభుత్వాలు మారిన సమయానికి అందని జీతాలు
- సమ్మెకు సిద్ధం అంటున్న 1962 సిబ్బంది

చేవెళ్ల ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):

పశు సంచార వైద్య సేవల సిబ్బందికి వేతనాలు లేక పడి గాపులు కాస్తున్నారు. పశువులకు మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో 2017లో పశు సంచార వైద్య సేవల (1962 అంబులెన్స్)ను ప్రారంభించారు. జిల్లాలోని చేవెళ్ల నియోజకవర్గానికి ఒక అంబులెన్స్ కేటాయించారు. ఇందులో డాక్టర్, సహాయకులు, డ్రైవర్, హెల్పర్ విధులు నిర్వర్తిస్తున్నారు.రైతులు 1962 నంబర్కు కాల్ చేసిన వెంటనే.. అంబులెన్స్ అక్కడకు వెళ్లి పశువులకు వైద్యం అందిస్తారు. మూగ జీవాల పాలిట సంజీవనిలా పని చేస్తున్న 1962 అంబులెన్స్ పని చేస్తున్న సిబ్బందికి వేతనాలు రాక దుర్భర జీవితాలను గడుపుతున్నారు. నాలుగు నెలలుగా జీతాలు లేక సిబ్బంది కుటుంబ పోషణ కోసం భారమ వుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన సరైన సమయానికి జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. చాలీచాలని జీతాలతో తాము జీవనం సాగిస్తున్నామని అయినా ప్రభుత్వాలు పట్టించుకోవడం




లేదన్నారు. పశు సంచార సేవలకు కొన్ని నెలలుగా నిధులు విడుదల కాపోవడంతో డీజిల్ ఖర్చుకు తలకు మించిన భారం కాగా, వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదని యాజమాన్యం అంటున్న వేతనాలు లేకున్నా సిబ్బంది మాత్రం మూగ జీవాలపై ఉన్న ప్రేమతో అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 1962 అంబులెన్స్ ఆగక ముందే.. సిబ్బంది వేతనాలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం కావాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి01:

గ్రామపంచాయతీ ఎన్నికలకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాకు చెందిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణ బాధ్యతలను నోడల్ అధికారులకు అప్పగించారు. ఇప్పటికీ ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాలకు సిద్ధం చేయగా ఎన్నికల పర్యవేక్షకులకు సంబంధించి 12 మంది అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఒక్కో అంశంపై ఒక్కో అధికారిని నియమించి పర్యవేక్షించ బాధ్యతను అప్పగించారు.ఎన్నికల సంఘం ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేసినా ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణలో డీఈవో గోవిందరాజు మాన్ పవర్ మేనేజ్మెంట్,డి ఆర్ డి ఓ మొగులప్ప బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్,డీటీవో మేగా గాంధీ రవాణా, పి ఆర్ డి ఈ జ్యోతి శిక్షణ,డీపీవో జాన్ సుధాకర్ సామగ్రి మేనేజ్మెంట్,జెడ్పీ సీఇఓ భాగ్య లక్ష్మి ఎంసీఎంసీ మేనేజ్మెంట్,ఎక్స్పెండిచర్ అకౌంట్స్,ఆంజనేయులు ఎక్స్పెండిచర్ మానిటరింగ్ మేనేజ్మెంట్, డి సి ఓ సుదర్శన్ పరిశీలకులు,అంజయ్య బ్యాలెట్ పేపర్ మేనేజ్మెంట్, ఎం ఏ రషీద్ మీడియా మేనేజ్మెంట్, యోగానంద్ హెల్ప్ లైన్ గ్రీవెన్స్, డిపిఓ కృష్ణ రిపోర్ట్స్ రిటన్స్ మేనేజ్మెంట్ వ్యవహరిస్తారని కలెక్టర్ వెల్లడించారు.

# ఇండోస్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం

జహీరాబాద్ ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా శనివారం నాడు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల్లో సృజనాత్మకత ను వెలికి తీసేందుకు, పాఠాలలోని అంశాలను ప్రయోగాత్మక పద్ధతిలో రూపొందించేలా ఓ ప్రైవేట్ పాఠశాల ఎగ్జిబిషన్ ను నిర్వహించి అందరిని ఆకట్టుకుంది పట్టణంలోని సైన్స్ ఇండస్ యూనివర్సల్ పాఠశాల యాజమాన్యం వినూత్నంగా సైన్స్, మ్యాథ్స్, ఆర్ట్స్ లలో వివిధ అంశాలకు సంబంధించి ఎగ్జిబిషన్ నిర్వహించారు. మాములుగా సైన్స్ ఫెయిర్ సైన్స్ కు సంబంధించిన అంశాలే నిర్వహిస్తారు అయితే ఇక్కడ ఒక ప్రత్యేకత సైన్స్ లో ఆసక్తి లేని వారి కోసం మ్యాథ్స్, ఆర్ట్స్ లలో సైతం వివిధ అంశాలను విద్యార్థులు రూపొందించారు. మొదటి తరగతి నుండి హై స్కూల్ విద్యార్థుల వరకు వివిధ అంశాలతో నమూనాలను రూపొందించారు.ఇక ఇక్కడ ప్రదర్శించిన నమూనాలలో రైలు ఇంజిన్ పనితీరు, తక్కువ ఖర్చుతో నీటి శుద్ధి, పర్యావరణ పరిరక్షణ, మైక్రో స్కోప్ పని తీరు ఉన్నాయి. ఇక పవన విద్యుత్ ఉత్పత్తి నమూనాను భార్గవ్ రెడ్డి రూపొందించగా, భూమి పరిభ్రమణ గురించి 6వ తరగతి కి చెందిన మొహమ్మద్ షోయబ్ బృందం రూపొందించి సందర్శకులకు చక్కగా వివరించడం విశేషం. శరీరంలో రక్త ప్రసరణ, ఊపిరితిత్తుల పని తీరు, విద్యుత్ శక్తిని యంత్రిక శక్తి గా మార్చే తీరు లాంటివి సైతం ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించగా చూసిన విద్యార్థుల తల్లి తండ్రులను ఆకట్టుకున్నాయి. ఇక వ్యవసాయం, అడవి, ఆక్వారియం, గ్రీన్ హౌస్ లాంటివి గురించి వివరించేలా 6వ తరగతి విద్యార్థిని సాయి తనుష నమూనా ను రూపొందించి వివరించింది. ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి, వాహనాలు నడిపే వారు తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి 5వ తరగతివిద్యార్థుల బృందం రూపొందించిన నమూనా సైతం అందరిని ఆకట్టు కునేలా ఉంది. ఇక ప్రత్యేకంగా ఆర్ట్స్ గేలరీ చూసే వారందరిని ఆలోచించే లా చేసింది.



పిల్లలురూపొందించిన పెయింట్స్ బాగున్నాయని చెప్పవచ్చు. ఇక ఒకటవ తరగతి విద్యార్థులు సైతం కరెన్సీ నోట్లు, నాణాలు, ధాన్యం మొక్కలు, మొక్కలలో రకాలు, వివిధ జంతువుల జీవన విధానం లాంటివి రూపొందించి చూడటానికి వచ్చిన వారిని మెచ్చుకునేలా చేసింది. ఇలా ఈ రోజు పాఠశాల లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహణ తో సందడి నెలకొంది.ఇక ఇస్రో సంస్థ మంగళ్ యాన్-2 ను చంద్ర గ్రహం లోకి పంపగా, మంగళ్ యాన్ -3 పేరుతో రూపొందించిన నమూనాను పాఠశాల ఎంట్రన్స్ లో ఉంచగా ఈ ఎగ్జిబిషన్ చూడటానికి వచ్చిన వారు ప్రతి ఒక్కరు పరిశీలించడం గమనార్హం. పిల్లల్లో సృజనత్మకత ను వెలికి తీసేందుకు, క్లాసుల్లో చెపుతున్న పాఠాలను ప్రాక్టికల్ గాచూపించేందుకువిద్యార్థుల్లో ఆలోచనా శక్తిని ప్రేరేపించేందుకు రెండో సారి ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ చంద్రికా రెడ్డి. తో పాటు ప్రిన్సిపాల్, పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



అడ్డాకుల, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం అడ్డాకుల మండలంలోని పొన్నకల్ గ్రామంలో కామన్ కమ్యూనిటీ హాల్ షెడ్డు నిర్మాణం, సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. అనంతరం అడ్డాకుల ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించిన నూతన అంబులెన్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, డిసిసి కార్యదర్శులు లక్ష్మీనారాయణ, విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, అడ్డాకుల మండల అధ్యక్షులు తోట శ్రీహరి, నాయకులు దోనూరు హేమ వర్ధన్ రెడ్డి, దశరథ రెడ్డి, రవీందర్ రెడ్డి, వేఘనాథ్, ప్రేమ్ కుమార్, బుచ్చన్న గౌడ్, రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్





నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఫిబ్రవరి01:

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కు ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాము ను శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. నెల వారీ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదాముకు వచ్చిన కలెక్టర్ గోదాం వద్ద భద్రతా చర్యలను గమనించి, పరిసరాలను చూసి గోదాం పటిష్ట బందోబస్తు మధ్య ఉందని, నలువైపులా సీసీ కెమెరాల నిఘాలోనే గోదాం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్ నాయక్, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న, నాయబ్ తహసిల్దార్ రాణి దేవి, బిజెపి నగర అధ్యక్షుడు పోషల్ వినోద్, బిఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎరుకలి వెంకటయ్య, టిడిపి నాయకులు రాఘవ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి:ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 01:

యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు. డ్రగ్స్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం మైనారిటీ జూనియర్ కళాశాల-నారాయణపేటలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ ఎక్సైజ్ ఎస్సై లు గురువయ్య, శిరీష, సివిల్ఎస్సై వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వర్, అధ్యాపకులు జహీరుద్దీన్, కళాశాల సీనియర్ అసిస్టెంట్ కం డిప్యూటీ వార్డెన్ ఇంతియాజ్ అహ్మద్ ,కళాశాల పిడి వి విజయ్ కుమార్, కళాశాల హెల్త్ సూపర్వైజర్ హస్నుద్దీన్, పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం మళ్లీ నిర్వహించాలని విద్యార్థులకు ఇలాంటి ప్రోగ్రామ్లు -అవగాహనలు, కల్పించాలని ప్రిన్సిపల్ తెలియజేశారు.

# విద్యా భారతి పాఠశాలలో ఘనంగా కల్చరల్ ఈవెంట్







జహీరాబాద్ ఫిబ్రవరి 01( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల శనివారం నాడు ఏర్పాటు చేసిన కల్చరల్ ఈవెంట్ కార్యక్రమం లభాగంగా అట్ట హసంగా కల్చరల్ ఈవెంట్ విద్యభారతి హై స్కూల్ చెన్నారెడ్డి నగర్ లో విద్యార్థుల చక్కటి డాన్సులతో సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బుర పరిచాయి. సైన్స్ ఎక్సిబిట్స్ 30 రకాలు ప్రదర్శించి విద్యార్థులు ప్రతిభను చాటారు. రోటరీ క్లబ్ ఆఫ్ జహీరాబాద్ అధ్యక్షులు లాల్ రెడ్డి, కార్యదర్శి రఘునందన్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ రోటరియన్స్ రాజయ్య, సి వెంకటేశం, ప్రభాకర్ రెడ్డి డాక్టర్ చంద్రశేఖర్, సంగ్రామం పాటిల్ విద్యార్థులకు బహుమతులు అంద్స్ చేశారు. 10వతరగతిలో 10/10 గ్రేడ్సాధించిన విద్యార్థులు సంజన, హాసిని లకు మెడల్ క్యాష్ ప్రైజ్ లను ప్రిన్సిపాల్ టి కృష్ణారెడ్డి, స్నేహలత అందించి అభినందించారు. రాజేశ్వర చారి, శ్రీహరి, శీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతన కల్పించాలి

– మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసు రత్నం డిమాండ్




శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):

రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి చందు యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పైన చందానగర్ సర్కిల్ 21 లో నిర్వహించిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బాలరాజు యాదవ్ ప్రధాన కార్యదర్శిగా కె పరమేష్ తొమ్మిది మంది కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేసు రత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా యేసు రత్నం మాట్లాడుతూ... మున్సిపల్ కార్మికులు చాలీచాలని జీతంతో బతికెళ్లదీస్తున్నారు వాళ్లు తెల్లవారుజామున 4 గంటలకు నిద్రలేచి ఇంటి పనులు చేసుకొని ఐదు గంటల వరకు విధులకు హాజరై రెండు గంటల వరకు విధులు నిర్వహించి రోడ్లను కాలనీలో ఉన్న రోడ్లను శుభ్రం చేస్తున్నప్పటికీ వారి జీవితాలలో మాత్రం శుభ్రం లేదు వాళ్లకు అందవలసిన వసతులు పనిముట్లు ఏవి అందించకుండా కాంట్రాక్టు ఏజెన్సీలు అధికారులు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను నిర్లక్ష్యం చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ విధులను నిర్వహించే విధంగా చేస్తున్నారు వారికి సౌకర్యాలు కల్పించ కుండా వారికి కావలసిన చీపుర్లు బూట్లు భోజులు సబ్బులు నూనె వీటి అన్నిటితో కలిపి ఉండే కిట్టును ఇప్పటివరకు ఇవ్వకుండా వారిని గాలికి వదిలేస్తూ వారి సమస్యలను పరిష్కరించకుండా వారి జీవితాలతో చెల గాటమాడుతూ గత ప్రభుత్వం పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేస్తామని మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినప్పటికీ వీరిని ఏనాడు ప్రభుత్వాలు పట్టించుకోలేదు సరియైన పనికి సరియైన వేతనం ఇవ్వకుండా వారికి అందవలసిన వాటిని అందించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఈ హీనంగా మున్సిపల్ కార్మికులను చూస్తున్నారు కరోనా సమయంలో రక్షక బటులతో డాక్టర్లతో కలిసి మున్సిపల్ కార్మికులు విధులు నిర్వహించారు అయినప్పటికీ వీరిని ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు గతంలో కెసిఆర్ మున్సిపల్ కార్మికులను మోసం చేశారని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పారిశుద్ధ కార్మికుల కాళ్లను కడగాలని అన్నారు అయినప్పటికీ పర్మినెంట్ చేయలేదు కాళ్లు కడిగితే కడుపు నిండుతుందా అని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో నైనా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని చేసే అంతవరకు 26వేల జీతాన్ని ఇవ్వాలని యేసు రత్నం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ,నరసింహారెడ్డి ,ప్రధాన కార్యదర్శి కె పరమేష్ ,సహాయ కార్యదర్శి విజయ, మొగులమ్మ, మల్లయ్య దేవేందర్ రమేష్ తదితరులు మున్సిపల్ కార్మికులకు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు ఫిబ్రవరి 7న డప్పుల దరువుతో గర్జించాలి





- లక్ష డప్పులు వేల గొంతుల ప్రదర్శన పోస్టర్ విడుదల
- మాదిగలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయండి
- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ

చేవెళ్ల ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):

ఫిబ్రవరి 7న ప్రతి మాదిగ కాళ్లకు గజ్జతో డప్పుల దరువుతో గర్జించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్ ను మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ మరియు మండల కార్యకర్తల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ... ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే లక్ష డప్పులు వేల గొంతులు ప్రదర్శనను చేవెళ్ల మండలం పరిధిలోని ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు మాదిగలు భారీ ఎత్తున తరలివచ్చి ప్రదర్శనను డప్పుల చప్పులతో కాలికి గజ్జ కట్టి హైదరాబాద్ దద్దరిలేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుట్టేలా ఈ ప్రదర్శనను చూసిన వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసేలా భారీ ఎత్తున, వర్గీకరణ అడ్డుకుంటున్న శక్తులన్నీ నోళ్లు మూసుకొని మద్దతునిచ్చేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గెస్ట్ హౌస్ నుంచి మార్కెట్ యార్డ్ వరకు డప్పులతో ర్యాలీ నిర్వహించి భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రామస్వామి, మండల సీనియర్ నాయకులు చెనిగల్ల రమేష్ మాదిగ, బొర్ర అనంత రాములు మాదిగ, కటికెం కృష్ణ మాదిగ, గాజుల గూడెం యాదయ్య మాదిగ, బాయికాడ యాదయ్య మాదిగ, గొల్లపల్లి విలేజ్ ప్రెసిడెంట్ వెంకటేష్ మాదిగ, ఊరెళ్ల ప్రెసిడెంట్ నరేంద్ర మాదిగ, ఆలూరు ప్రెసిడెంట్ విజయ్ కుమార్ మాదిగ, అల్లవాడ గ్రామ ప్రెసిడెంట్ విజయ్ మాదిగ, గుండాల విలేజ్ ప్రెసిడెంట్ మల్లేష్ మాదిగ, నూతన గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు ఎంఆర్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గుంతలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

-మృతులు అక్క తమ్ముడు గా గుర్తింపు మహేష్ మృతదేహం లభ్యం భాగ్యలక్ష్మి కొరకు గాలింపు

-జడ్చర్ల మండలం ఉదండాపూర్ లో ఘటన

జడ్చర్ల ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)

జడ్చర్ల మండల పరిధిలోని ఉదండాపూర్ గ్రామం శివారులో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కొరకు తీసిన గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం జడ్చర్ల మండలం ఉదండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఉదండాపూర్ గ్రామానికి చెందిన ఆరెల యాదయ్య ఉదండాపూర్ ప్రాజెక్ట్ సమీపంలో వ్యవసాయ పొలం ఉంది. శనివారం వ్యవసాయ పొలం వద్దకు తల్లితో కలిపి భాగ్యలక్ష్మి (6) మహేష్ (4 ) వ్యవసాయ కులం వద్దకు వెళ్లారు .తల్లి వ్యవసాయ పనిలో నిమగ్నం అయి ఉండగా చిన్నారులు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు ప్రాజెక్టు గుంతలో పడి మృత్యు వాతపడ్డారు. పిల్లలు కనిపించక పోవడం తోతల్లి వెతికింది. ప్రాజెక్టు గుంతలో మహేష్ అప్పటికే మృతి చెంది నీటిలో తేలిన దృశ్యాన్ని చూసి బోరున విలపించింది. కూతురు భాగ్యలక్ష్మి కొరకు వెతికిన కనపడక పోవడంతో ఆ తల్లి రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న జడ్చర్ల పోలీసులు రెవెన్యూ సిబ్బంది భాగ్యలక్ష్మి కూడా నీటి గుంతలోనే



పడి మృతి చెందిం ఉంటుందని భావించి భాగ్యలక్ష్మి మృతదేహం కోసం నీటిగుంటలో గాలింపు చర్యలు చేపట్టారు. యాదయ్య దంపతులకు ఉన్న ఇద్దరు సంతానం ప్రాజెక్టు గుంతలో పడి మృత్యువాత పడడంతో వారి రోధన వర్ణనాతీతంగా మారింది. ఈ ఘటన ఉదండాపూర్ గ్రామం తో పాటు జడ్చర్ల మండలంలో విషాదఛాయలు నిండింది. కాగా ఉదండాపూర్ ప్రాజెక్ట్ గుంతలో ఇప్పటికే గ్రామానికి చెందిన గుంతలో పడి మూర్తి పద్దారని ఆయన కూడా ప్రాజెక్ట్ గుత్తేదారుడు అధికారులు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతోనే గ్రామస్తుల కు ప్రాజెక్ట్ గుంతలు యమపాశంగా మారాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

# మైనింగ్ ఏడి రిటైర్మెంట్ కావడంతో కలత చెందుతున్న పారిశ్రామికవేత్త..

- టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో మట్టి అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న పారిశ్రామికవేత్తలు
- ప్రజా జ్యోతితో తెలుపుకున్న పరిశ్రమల అసోసియేషన్ యజమానులు

మనోహరాబాద్, ఫిబ్రవరి 01 ( ప్రజా జ్యోతి )

మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ టి జి ఐ ఐ సి పరిశ్రమల అసోసియేషన్ శనివారం, ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ నెల రోజుల క్రితం మైనింగ్ ఏడి రిటైర్మెంట్ కావడంతో ఆయన స్థానంలో మరొకరు నియమించక పోవడంతో నిర్మించే పరిశ్రమలు మధ్యలోనే ఆగిపోయా యని మట్టి నింపుకుంటేనే కానీ పరిశ్రమలు స్థాపించలేమని పరిశ్రమల అసోసియేషన్ యజమాన్యాలు తెలిపాయి. ఒకపక్క ప్రభుత్వం పరిశ్రమల కోసం భూమి కేటాయించి రెండున్నర సంవత్సరాల లోపు పరిశ్రమలు స్థాపించాలని తెలిపిందని వారు తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు చేయకపోతే టి జి ఐ ఐ సి ప్రభుత్వం వారు. రసం చెల్లించాలని నోటీసు లు జారీ చేస్తున్నారు. పరిశ్రమలు నిర్మాణం చేస్తూ మట్టి నింప లేక అనుమతి పొందలేక పరిశ్రమలు మధ్యలోనే నిలిపివేయాల్సి వస్తుందని పరిశ్రమల అసోసియేషన్, అధ్యక్షులు శ్రావణ్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి అశోక్ కుమార్, ఓ ప్రకటనలో ప్రజా జ్యోతితో తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సాధించి మైండ్ ఏది నియమించి మట్టి పరిశ్రమలకు తరలించేందుకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు.

# పని చేసే చోట మహిళలకు వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు






- మహిళలకు రక్షణగా లోకల్ కంప్లయింట్ కమిటీలు
- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కమిటీ చైర్మన్ ప్రమోదిని

వనపర్తి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి):

పని చేసే చోట మహిళలకు వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఇంటర్నల్, లోకల్ కంప్లయింట్ కమిటీ చైర్మన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమోదిని అన్నారు. వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి. సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లోకల్ కంప్లయింట్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు ఇప్పటికే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే మహిళలను లైంగిక వేధింపులకు గురి చేస్తే ఫిర్యాదు చేసేందుకు ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీలు, ఆ పై జిల్లాస్థాయిలో లోకల్ కంప్లయింట్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ప్రమోదిని మాట్లాడుతూ. పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు.కార్యాలయాలలో తదితర ప్రదేశాలలో మహిళలపై శారీరిక, మానసిక వేధింపులకు పాల్పడితే బాధ్యులపై చట్ట పరంగా తగిన శిక్షలు ఉంటాయని బాధితులు ఇంటర్నల్ కమిటీకి ఫిర్యాదు చేయాలని లేదా లోకల్ కమిటీకి ఫిర్యాదు చేయాలని సూచించారు. లోకల్ కంప్లయింట్ కమిటీ మొదటి సమావేశం శనివారం నిర్వహించగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రజనీ మహిళల రక్షణ చట్టాలు, లైంగిక వేధింపుల విధానాలు, చట్టం ద్వారా మహిళలకు రక్షణ పై అవగాహన కల్పించారు. ఇంటర్నల్, లోకల్ కమిటీల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. మహిళల కోసం ఉద్దేశించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు, మహిళలకు, వరద బాధితులకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందని అదేవిధంగా త్వరితగతిన ఉచిత న్యాయ సహాయం పొందుటకు నల్సా టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేసి పొందవచ్చని తెలియజేశారు. ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టి న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, కమిటీ సభ్యులు డి.ఆర్డీఓ ఉమాదేవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పరిమళ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్, సిడిపిఓలు, లక్ష్మమ్మ, హజీరా, బాలేశ్వరి, సూపర్డెంట్ అరుంధతి, జిల్లా మహిళా సాధికారిక కేంద్రం డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, జెండర్ స్పెషలిస్టులు శ్రీవాణి, సలోమి, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షత దీక్ష విధి నిర్వహణలో గుర్తింపు పొందాలి: ఎస్ ఐ. వెంకటేశం.



కల్హే ర్. 1. ఫిబ్రవరి ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్.లో ఉద్యోగులు విధులు నిర్వహించిన చోట ప్రజలతో సంబంధాలు ఏర్పాటు చేసు కుని ప్రజల ద్వారా గుర్తింపు పొందాలని కల్హేర్ ఎస్ఐ వెంకటేశం తెలిపారు. కల్హేర్ మండల పోలీస్ స్టేషన్లో పని చేసిన తన తోటి ఉద్యోగులకు ప్రమోషన్ ద్వారా ఎస్.ఐ.లు అంజయ్య, మరియు శ్రీశైలం. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. వీరికి పోలీస్ స్టేషన్లో సన్మానం చేసి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సిబ్బంది రవి. నాగప్ప, పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తో గేదె మృతి.

- 50 వేల వరకు నష్టం



కల్హే ర్. 1. ఫిబ్రవరి ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో కరెంటు షాక్తో పాడి గేదె మృతి చెందిన సంఘటన కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందినపాడి రైతు పెద్దడే మల్లయ్య గ్రామ శివారులో పశువులు మేపుతుండగా పై నుంచి ఆకస్మాత్తుగా తెగి పడిన కరెంట్ తీగలు పడి విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందినట్లు బాధితుడు మల్లయ్య తెలిపారు. జరగరాని సంఘటన తన కళ్ళ ముందు జరగడం వలన ఆదాయం ఇచ్చి నా యొక్క సర్వస్వాన్ని పోగొట్టుకున్నానని నా బతుకు తెరువు ఉపాధికి నా పాడి గేదే ముఖ్యమని కావున ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని వారు కోరారు. మండల కేంద్రంలో తరచుగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్న విద్యుత్ అధికారులు ఎక్కడెక్కడ తీగలే లస్కులు ఉన్నాయో ఎక్కడ అపాయకరంగా ట్రాన్స్ఫారం లో ఉన్నాయో వాటిని గుర్తించి తక్షణమే మరమ్మత్తులు చేయాలని ప్రజలు గ్రామస్తులు విద్యుత్ అధికారులకు కోరుచున్నారు.

# దాస్యానాయక్ తండా లో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

## -పాల్గొన్న బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్

**పరిగి, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):**



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం దాస్య నాయక్ తండాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికి సమాన అవకాశం సమాన ఓటు హక్కు కల్పించిన మహనీయుడు ప్రపంచ మేధావి అంబేద్కర్ అని, యూవత అయన మార్గం లో నడువాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి బీఎంపీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ గోవింద్ నాయక్, బీఎంపీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, బాలకృష్ణ నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్లకు ఘన సన్మానం

## -ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు

## -మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**తాండూర్ ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి:**

తాండూర్ పురపాలక సంఘం కౌన్సిలర్ల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా శుక్రవారం రోజు తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పట్టణంలోని ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత మీదేనన్నారు. అంతేకాకుండా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను గత ప్రభుత్వం మంజూరు చేయడంతో ప్రజలు మీ వైపే ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నయ్యుం, సీనియర్ నాయకుడు పట్లోళ్ళ నర్సింలు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ కోసం కృషి చేస్తా ముని్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్.

**నారాయణఖేడ్:**



పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసేవ చేస్తానని నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్ అన్నారు . పట్టణంలోని పరిధిలోని ఎనిమిదో వార్డులో మురికి కాలువల లో చెత్తాచెదరం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుందని, స్థానికులు మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షె ట్కార్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన స్పందించి మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి ఆ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగింప చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ సే ట్కార్ ల సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఏమైనా ఇబ్బందులకు గురవుతూ తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహెర్ అలీ, సమద్, తదితరులు పాల్గొన్నారు.

# ఏటేటా తరుగుతున్న ర్యాలంపాడు గట్టు సమాచారం లేదంటున్న అధికారులు

**అలంపూర్, ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి) :**



జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండలం ర్యాలంపాడు, సుల్తాన్ పురం గ్రామాల శివారులో ఉన్న ప్రభుత్వ భూమి ఏటేటా తరిగిపోతుంది. ఆ రెండు గ్రామాల శివారులోని సర్వేనెంబర్ 74, 29 తోపాటు కొంత అటవీ ప్రాంతం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఎర్ర మట్టి నేల కావడంతో గ్రావెల్ కోసం ఈ మట్టిని అధికంగా ఉపయోగిస్తారు. ఒక ప్రాంతంలో ఇసుక గ్రావెల్ కంకర వంటి వాటిని తరలించాలంటే మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ అనుమతులు ఉండాలి. వాటికి సంబంధించిన సమాచారం మండల తాసిల్దార్ కార్యాలయానికి, పోలీస్ అధికారులకు తెలిసే ఉంటుంది. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక, గ్రావెల్ రవాణా చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ విషయంలో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. సాధారణ వ్యక్తులు ఇంటి నిర్మాణం కోసం ఇసుక, గ్రావెల్ రవాణా చేస్తే పోలీసులు వెంటపడి ఆపేసి కేసులు నమోదు చేస్తారు. ఆ పని పెద్దోళ్ళు చేస్తే అంటి ముట్టనట్లు వ్యవహరిస్తారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ర్యాలంపాడు శివారులోని గట్టును ఎకరాల కొద్ది తవ్వేశారు. వేల మెట్రిక్ టన్నుల గ్రావెల్ మాయమవుతుంది. గ్రామాల్లో సహజ సంపద ఇష్టానుసారంగా మాయమవుతున్న మైనింగ్ శాఖ అధికారులు ఇటువైపు తొంగి చూడటం లేదు. ప్రస్తుతం కొన్ని ట్రిప్పర్ల ద్వారా గత నాలుగు రోజులుగా ఎర్రమట్టి గ్రావెల్ ను సరఫరా చేస్తున్నారు. ఈ విషయం తాసిల్దార్ మంజులను అడుగగా ఆ విషయం తనకు తెలియదని సమాచారం ఇచ్చారు. అనుమతులు ఉన్నప్పటికీ ఒకచోట సహజ సంపద సరఫరా చేస్తే ఆ వివరాలను ఒక ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులపై ఉన్నది. ఎవరికి అనుమతిచ్చారు? ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుంది? ఎన్ని మెట్రిక్ టన్నులు అనుమతించారు? ఎన్ని రోజులు అనుమతి ఉంది? ఎన్ని వాహనాలు? రోజు ఎన్ని గంటలు తోలుకోవాలి వంటి వివరాలు తెలపాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఇక్కడి ప్రజలకు జవాబుదారీగా అధికారులు నడుచుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది.

# అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి ),01 ఫిబ్రవరి-2025**



మెదక్ జిల్లా సుపరిపాలన అందించే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల అధికారులతో ఈ ఆఫీస్ విధానం, అధికారుల సమయపాలన, , ప్రత్యేక అధికారులు మండలాలలో క్షేత్ర స్థాయి పర్యటనలు సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా ఫైల్స్ ప్రతిదీ ఈ ఆఫీస్ విధానంలోనే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని చెప్పారు, ఈ ఆఫీస్ విధానాన్ని పగడ్బందీగా అమలు జరగాలని సూచించారు. ఈ ఆఫీస్ విధానం అనేది ఒక సమర్ధవంతమైన పాలనకు దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు. ఈ ఆఫీసులో ఫైల్స్ పంపినప్పుడు అధికారుల దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉన్నాయో అనేది స్పష్టంగా తెలుస్తుందని అందువల్ల కలెక్టర్ తో సహా ప్రతి ఆఫీసర్ పై జవాబుదారితనం పెరుగుతుందని తెలిపారు. అధికారులు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు.సామాజిక కార్యక్రమాల్లో , సామాజిక రుగ్మతలు నియంత్రించడంలో అదికారులు పాల్గొనలన్నరు.అధికారులందరూ తుచ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించలాన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి





## - బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి

**చేవెళ్ల ఫిబ్రవరి 01 (ప్రజా దర్బార్ ):**

ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి దంపతులు పిలుపు నిచ్చారు. శనివారం చేవెళ్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద టీఎక్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంను డాక్టర్ వైభవ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకునే స్తోమత లేని వారికి ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో ఈఎన్టీ స్కోపీ, బిపి షుగర్, ఈసీజీ డెంటల్ ఎరనాలజీ పరీక్షలు చేసి రిపోర్టులను ప్రజలకు అందించారు. చేవెళ్లలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. నగరంలోని టీఎక్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చేవెళ్లలో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని పలువురు గ్రామస్తులు, పెషేంట్స్(రోగులు) పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో చేవెళ్ల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, డాక్టర్లు వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పాపి రెడ్డి నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల ప్రచార జోరు

**- బస్తీలో వాటర్ ప్లాంట్ పెట్టుకోవడానికి సొసైటీ లెటర్ ప్యాడ్ ఇచ్చింది ఎవరు...**
**- సంక్షేమ సంఘంలో లెక్కలు గల్లంతు...లక్షల రూపాయలు మాయం**
**- దోపిడి రాజ్యాన్ని అడ్డుకట్ట వేయాలంటే పులి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి**
**- బస్తీ వాసులను విజ్ఞప్తి చేసిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘంలోని సొసైటీ కి సంబంధించిన లెక్కలలో లక్షల రూపాయలు మాయమయ్యాయని పాపిరెడ్డి నగర్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో ఈనెల ఏడవ తేదీన శుక్రవారం జరుగబోయే సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ ఒకటి (1) పులి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థి శ్రీధర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో పాపిరెడ్డి నగర్ కు చెందిన అన్ని పార్టీలకు సంబంధించిన నేతలు మహా కూటమిగా ఏర్పడి మాజీ అధ్యక్షుడు గత కొన్ని సంవత్సరాలుగా కాలనీ పై దాదాపుగా రూ.30 లక్షలకు పైగా డబ్బులు వసూళ్లు చేసి సొసైటీ లో ఒక్క రూపాయి కూడా లేకుండా దోపిడి జరిగిందని, ఇలాంటి దోపిడీని అరికట్టాలంటే ఈ మాజీ అధ్యక్షుడిని మరో సారి గెలవకుండా ఓడగొట్టడం ఒక్కటే మార్గమని పలువురు నేతలు పేర్కొన్నారు. చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించి దోపిడి రాజ్యానికి అడ్డు కట్ట వేయాలని కేశిరెడ్డి హన్మంతు రెడ్డి, ఏసీరెడ్డి భూపాల్ రెడ్డి, చర్ల రామకృష్ణ రెడ్డి, మాయ రాజయ్య పర్వతాలు యాదవ్, టీ వీ పద్మ, కరుణ శ్రీ, పద్మ పలువురు నాయకులు, పెద్దలు అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వాటర్ ప్లాంటు ఆధ్యుడే మాజీ అధ్యక్షుడని, అతను నెల నెలా వాటర్ ప్లాంటు నిర్వాహకుల వద్ద డబ్బులు తీసుకునే వారని ఆరోపించారు. ప్లాంట్ పెట్టుకోవాడానికి లెటరు ప్యాడ్ కూడా వ్రాసి ఇచ్చారని, సదరు వాటర్ ప్లాంటు నిర్వాహకులు బస్తీలో ప్రతీ ఇంటికి కర పత్రాలు కూడా పంచడం కూడా జరిగిందని తెలిపారు. ఈ మాజీ కడిగిన ఆణిముత్యం ఐతే ఎందుకు నిరూపించుకోలేక పోతున్నాడని అన్నారు. ఈ మాజి అధ్యక్షుడికి చెప్పుకోవడానికి ఏమీ లేక తప్పుడు లెక్కలు చూపిస్తూ ఈ రకంగా బస్తి వాసులను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు, కానీ కాలనీలో ఇతని మాటలు నమ్మడానికి ఎవరు సిద్ధంగా లేరని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామి రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, మాయ బాల నరసయ్య, ఎడ్ల సంపత్ రెడ్డి, తడికల రాజీ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, డాకురి అక్కిరెడ్డి, చర్ల సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్ యాదవ్, శ్రీ కాంత్, రాజనర్సింహ రెడ్డి, శరత్ రెడ్డి, వీరన్న, రొండ్ల రవీందర్ రెడ్డి, సునీల్, సాయి బాబా, వెంకటేశ్వర రెడ్డి, రమేష్ గుప్త, దొడ్ల సాయి రెడ్డి, మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, స్వామి, రాజిరెడ్డి, యాదగిరి వడ్డెర, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ మెస్త్రీ, జైపాల్ రెడ్డి, ఇంద్ర సేనా రెడ్డి, రాములు, మల్లారెడ్డి, భాస్కర్, పాండు, శ్రీనివాస్ రెడ్డి, వినోద్, కర్నాకర్ రెడ్డి, వెంకటేష్,స్వామి, నాగరాజు, రవి, శేఖర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవి, సుదర్శన్, రాజేందర్, భూ లక్ష్మి, మంజుల, కృష్ణా రెడ్డి, బుచ్చి రెడ్డి, భాస్కర్, ప్రకాష్, శివ గుప్త, సోమి రెడ్డి, రాజు కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# స్మశానవాటికలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

**- కూకట్ఎ పల్లి మ్మెల్యే మాధవరం కృష్ణారావు**




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :** అల్లాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న స్మశాన వాటికలో కనీస మౌలిక సదుపాయాలు కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించలేకపోతుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, అధికారులతో కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ పరిధిలో స్మశాన వాటికలను పరిశీలించారు. ముందుగా పర్వత్ నగర్ హిందూ స్మశాన వాటిక, ముస్లిం స్మశాన వాటిక, రామారావు నగర్ హిందూ స్మశాన వాటిక, ముస్లిమ్స్ స్మశాన వాటిక, పండిత్ నెహ్రూ నగర్ ముస్లిమ్స్ స్మశాన వాటిక, రాజీవ్ గాంధీ నగర్ ముస్లిం స్మశాన వాటిక, క్రిస్టియన్స్ స్మశాన వాటిక, హిందూ స్మశాన వాటిక, యూసుఫ్ నగర్ హిందూ స్మశాన వాటికను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ అన్ని స్మశాన వాటికలలో ముఖ్యముగా నీటి సమస్య తీవ్రముగా ఉంది, అలాగే స్మశాన వాటిక లలో విద్యుత్ దీపాలు, కాలనిలో మంచినీటి సరఫరా సక్రమంగా లేదని స్థానికుల ఫిర్యాదు మేరకు జలమండలి అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మశాన వాటికలలో నీటి సదుపాయం కొరకు బోర్ వెల్స్ వేయించి విద్యుత్ దీపాలు ఏర్పాటు అలాగే అధునాతన వసతులతో కూడుకున్నటువంటి అభివృద్ధి చేయాలనీ ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు, జలమండలి అధికారులు, శానిటేషన్ అధికారులు, డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, జాహిద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, రాజు, బ్రహ్మ, సయ్యద్ రియాజ్, రాంబాబు, మల్లేష్, సయ్యద్ నజీర్, మోయిన్, అబ్దుల్ హమీద్, చాంద్ సాబ్, అస్లాం, సలావుద్దీన్, షేక్ సలావుద్దీన్, షేక్ ఇస్మాయిల్, బొల్లు శ్రీనివాసరావు, స్వామి పాస్టర్, రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ లో ఘనంగా మార్కండేయ జయంతి...




**నారాయణఖేడ్:** పట్టణం వెంకటాపూర్ క్రాస్ రోడ్ వద్ద మార్కండేయ భవన్ లో శనివారం మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం బాధ్యులు,కుల బాంధవులు ధ్వజారోహణం మరియు భక్త మార్కండేయుడు ధ్వజాన్ని ఎగురవేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మార్కండేయ తొట్టెల కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలు పాటలు పాడారు. కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ పాల్గొని మాట్లాడారు. భక్తి మార్గంతోనే మోక్షం పొందవచ్చని నిరూపించిన కారణజన్ముడు మార్కండే యుడన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం బాధ్యులు, కుల బాందవుల కుటుంబసభ్యులు,పట్టణ పెద్దలు యువజన సంఘం బాధ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి



**కేశంపేట ఫిబ్రవరి 1 ( ప్రజా జ్యోతి)** శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు కేశంపేట మండలంలోని పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట చందు ఆధ్వర్యం లో శ్రీ దవళగిరి వెంకటేశ్వర స్వామి గుట్టపైన శ్రీ భక్త మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో పూజించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంగం ప్రముఖులు గంజి సుధాకర్ గంజి ఆంజనేయులు గంజి చంద్రయ్య గంజి కృష్ణయ్య నారని శ్రీనివాసులు పాలాది భాస్కర్ పాలాది రమేష్ పల్నాటి బాలస్వామి గడ్డమీది సాయికుమార్ ఉప్పల చంద్రశేఖర్‌తో పాటు ఇతర పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ పై కేంద్రం మొండి వైఖరి

**- యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గణపురం తరుణ్**




**చేవెళ్ల ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):** తెలంగాణకు భారీగా నిధులు కేటాయిస్తారని గంపెడు ఆశలు పెట్టుకుంటే చివరికి మొండి చేయి చూపించారని యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి గణపురం తరుణ్ అసంతృప్తి వ్యక్తం చేసారు.. కోట్లతో బడ్జెట్ పెట్టిన ప్పటికీ కేవలం ప్రభుత్వాన్ని కాపాడు కోవడం కోసం ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు మాత్రమే పెద్ద పీట వేశారని అన్నారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని అసహనం వ్యక్తం చేశారు. తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణపై వివక్ష చూపడం బాధకరం అని ఆర్థిక మంత్రి 1 గంట 40 నిమిషాల ప్రసంగంలో కనీసం తెలంగాణ అనే పదం కూడా ఎత్తకపోవడం సిగ్గుచేటు తెలంగాణ ఒక్క జాతీయ ప్రాజెక్ట్ కూడా ఇవ్వకపోవడం బాధకరం అని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు నిరంతర ప్రక్రియ

-ప్రజలందరూ సమన్వయం పాటించి అధికారులకు సహకరించాలి

- దరఖాస్తు ప్రక్రియను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా వార్డ్ ఆఫీస్ లో ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతనంగా స్వకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలన లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు, ఇంతకు ముందు దరఖాస్తు చేసుకుని ఆన్ లైన్ లో పేరు రానివారు శంషిగుడా వార్డ్ కార్యాలయం వద్దకు వెళ్లి ఇందిరమ్మ ఇండ్ల కోసం నమోదు చేసుకోవాలని తెలియచేసారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని, అధికారి మీ ఇంటి వద్దకు వచ్చి సర్వే చేసుకుని, ఫోటో తీసుకుంటే సర్వే ప్రక్రియ ముగిసినట్లే అని అట్టివారు మరల వార్డ్ ఆఫీస్ కు వెళ్లే అవసరం లేదని అన్నారు. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ కాబట్టి ప్రజలందరూ సమన్వయం పాటించి అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డ్ ఆఫీస్ అడ్మిన్ శ్రీనివాస్, సి.ఓముస్తఫా, ఆపరేటర్ ప్రభావతి, బిల్ కలెక్టర్ కుమార్, నాయకులు గుడ్ల శ్రీనివాస్, రాజు గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల పక్షాన నిలబడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :



స్వాతంత్ర్యం నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల, పేద ప్రజల పక్షమేనని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈనెల 7న నగరంలో జరగనున్న మందే మాదిగల గుండె చప్పుడు, లక్ష డప్పులు, కోటి గొంతుకలు కార్యక్రమానికి సన్నాహక సమావేశం శనివారం మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్ లో మాదిగ సోదరులు ఎస్సీ వర్గీకరణ అమలు కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుండో అనుకూలంగా ఉందని, మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఈ వర్గీకరణ నిర్వహించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. వచ్చే శుక్రవారం జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, రఘు, తూము సంతోష్, చున్నుపాష, శివ చౌదరి, అశోక్, నయీమ్, మోసిన్, సచిన్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

ఘట్కేసర్, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :



మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో ఘట్కేసర్ రెడ్డి సంఘం అధ్యక్షులు కట్ట జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన శనివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో 5 సం.లు పూర్తి చేసుకున్నందున మాజీ ఎంపీపీ, తొలి పాలకవర్గం కౌన్సిలర్లకు వారి సేవలను అభినందిస్తూ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో పదవి విరమణ చేసిన మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ్ రెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, కొమ్మిడి అనురాధ రాఘవ రెడ్డి, చిలుకూరి హేమలత గోపాల్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు బొక్క సురేందర్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ సహకార బ్యాంకు చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, డైరెక్టర్ చందుపట్ల ధర్మా రెడ్డి, కొమ్మిడి రాఘవ రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, చిలుకూరి గోపాల్ రెడ్డి, కొంతం అంజి రెడ్డి, బొక్క విష్ణువర్ధన్ రెడ్డి, కొమ్మిడి రాజేశ్వర్ రెడ్డి, పలుగుల శ్రీకాంత్ రెడ్డి, కొమ్మిడి సాయిరాం రెడ్డి, కొమ్మిడి రాంరెడ్డి, కొమ్మిడి అమరసింహారెడ్డి, కొమ్మిడి హరి కృష్ణా రెడ్డి, మందల మోహన్ రెడ్డి, మెరుగు నరసింహారెడ్డి, రెడ్డి సంఘం వైస్ ప్రెసిడెంట్ కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి, కోశాధికారి ఆల్వా జైపాల్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు గడీల రామచంద్ర రెడ్డి, పాటి మహిపాల్ రెడ్డి, బొక్క సంజీవరెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించిన పద్మశాలి సంఘం.

కల్హే ర్.1. ఫిబ్రవరి ప్రజా జ్యోతి.



సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం ఇకలేరు మండల కేంద్రంలో.. శ్రీరామచంద్ర ఆలయంలో ఈరోజు భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని. పద్మశాలి సంఘం వారు మార్కండేయ జయంతి నిర్వహించి మార్కండేయ స్వామివారికి . ప్రత్యేక పూజలు చేసి. ప్రత్యేక తీర్థ ప్రసాదములను పంచిపెట్టారు అందరూ సుఖశాంతులతో ఉండాలని. పాడి పంటలు అన్నీ బాగా పండాలని. ఆ మార్కండేయదానికి కోరుకున్నట్లు గడిల సత్యనారాయణ తెలిపారు. మహిళా మన్నులు భక్తి పారవశ్యంతో స్వామి మార్కండేయ భక్తి పాటలు ఆలకించారు. డాక్టర్ శంకర్ మాట్లాడుతూ.పదహారేళ్ల అల్ప వయస్సులోనే శివభక్తుడై చిరంజీవి మార్కండేయ స్వామి చరిత్ర సూర్య చంద్ర ఆదులు ఉన్నంత కాలం వెళ్లిపోతుందని తెలిపారు పేర్కొన్నారు. ఆయన భక్తి మార్గం ప్రపంచానికి ఆదర్శ ప్రాయమని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి స్త్రీ పురుష భేదం లేకుండా చిన్నలు పెద్దలు అందరూ వచ్చి స్వామివారి ఆశీర్వాదంలో పొందారు. యువకులు అలిగి సత్యనారాయణ అలిగే నాగరాజ్. నక్క రాములు.గడీల సాయిలు. ప్రముఖులు వక్తలు పాల్గొని మార్కండేయ జయంతి ని ఘనంగా నిర్వహించడంలో పాలు పంచుకున్నారు

## సివిల్ రైట్స్ డే. నిర్వహణ. సమానత్వం పాటించాలి: తహశీల్దార్. కే శివ శ్రీనివాస్

కల్హే ర్. 1. ఫిబ్రవరి ప్రజా జ్యోతి



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రం కల్హే ర్ లో సమాజంలో అందరూ అందరూ సమానులే. డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ఇచ్చిన మొదటి హక్కు సమానత్వం.. తక్కువ ఎక్కువ. మేము ఉన్నతలమని ఉన్నత వర్గానికి చెందిన వారమని. రెండు గ్లాసుల పద్ధతులను. అస్పృశ్యత అంటరానితనం. వంటి రూపుమాపే విధానమే సివిల్ రైట్స్ డే. కావున అందరూ రాజ్యాంగాన్ని గౌరవించి. సమానత్వాన్ని సమభావాన్ని పాటించాలని తహశీల్దార్ శివ శ్రీనివాస్ సూచించారు. కల్హేర్ మండల పరిధిలోని మీరంపేట్ గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. గ్రామస్తులు అందరూ కలిసి ఉండాలని కోరారు. ఎవరైనా కుల వివక్షత చూపిస్తే. లేక గ్రామ బహిష్కరణ వంటి కార్యక్రమాలను ఎవరైనా పాటిస్తే అట్టి విషయాలను అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. అంటరానితనం, రెండు గ్లాసుల పద్ధతి పాటిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లేశం.. అధికారులు ఉన్నత అధికారులు ప్రజలు.. పౌరసరఫరాల అధికృత డీలర్. రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా మార్కండేయ జయంతి

శామీర్ పేట్, ఫిబ్రవరి 01,(ప్రజాజ్యోతి)



శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి జన్మదిన వేడుకలు శామీర్‌పేటలో వైభవంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రం శామీర్‌పేటలోని పెద్ద చెరువు ప్రాంతంలో ఉన్న శ్రీ శివభక్త మార్కండేయ దేవాలయంలో స్వామివారికి అభిషేకము, జన్మదిన వేడుకలు, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శామీర్‌పేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో కుల బాంధవులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి ధన రూపేనా, వస్తు రూపేనా విరాళాలు అందించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని శామీర్‌పేట పద్మశాలి సంఘం సభ్యులు కోరారు.

# మాజీ ముఖ్యమంత్రి ఆశీస్సులు తీసుకున్న పరమేశ్వర్ పాటిల్

జహీరాబాద్, ఫిబ్రవరి 01( ప్రజా జ్యోతి న్యూస్ )



సంగారెడ్డి జిల్లా శనివారం నాడు ఝరాసంగం మండలం మేధపల్లి సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ పాత్రికేయు లతో మాట్లాడుతూ గత సోమవారం రోజున గౌరవ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ని కలవడానికి ఝరా సంగం కేతకి సంగమేశ్వరుని ఆశీస్సులతో చేపట్టిన 140 కిలోమీటర్ల పాదయాత్రను విజయ వంతం చెయ్యడానికి నాకు సహకరించిన స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావ్ ఉమ్మడి మెదక్ జిల్లా డీసీ యం యస్ చేర్మన్ శివకుమార్ కు ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశంకు, ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు. ప్రతేక ధన్యవాద ములు తెలియ జేస్తూ నాకు సహక రించినానా తోటి బృందం అందరికి ఝరాసంగం జహీరాబాద్ నియోజక వర్గ బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదలు తెలియజేస్తూ ఈ సందర్భాంగా పరమేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ నాకు పాదయాత్రలో ఎక్కడ ఈలోటు రానీయకుండా సహకరించిన ఎమ్మెల్యే మాణిక్ రావ్ కు డీసీఎంస్ చేర్మన్ శివకుమార్ కు మండల అధ్యక్షులు వెంకటేశంకు ప్రతేక ధన్య వాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు

# లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమం విజయవంతం చేయాలి

**– కుల్కచర్ల మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్**

కుల్కచర్ల మండలం ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి



ఈరోజు కులకచర్ల మండలం లోని బొంరెడ్డి పల్లి గ్రామం లో మంద కృష్ణ మాదిగఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ మండల సంఘం ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమం లో భాగంగా సన్నాహక సమావేశంలో గౌరవ పెద్దలు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య మండల దళిత యువశక్తి యువ జన సంఘం అధ్యక్షులు గౌరవ కర్రే భరత్ అధ్యక్షులు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు నాగని వెంకట్రాములు ప్రధాన ఉపాధ్యా యులు తుప్పలి ఆనంద్ జిల్లా నాయకులు జంబు వెంకటయ్య డైరెక్ట్ నాగని ఎల్లయ్య అధికార ప్రతినిధి నల్ల మల్ల మొగులయ్య సలహాధారులు బైండ్ల రాంచేందర్ ఎమ్మార్పీఎస్ సలహాదారులు నాగని బిచ్చయ్య దగ్గుల సురేష్ మాజీ సర్పంచ్ నల్లమల్ల కృష్ణయ్య బలిజసంగం అధ్యక్షులు చెంద్రయ్య నాగరాజ్ కృష్ణ అధ్యక్షులు రాఘవేందర్ అధికార ప్రతినిధి శ్రీనివాస్ గ్రామ అధ్యక్షులు యాదగిరి బిచ్చయ్య రాంచేందర్ ప్రకాష్ వెంకట్ నరేష్ మురళి రామ్ పాపయ్య నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి పసిపాప మృతి కరణ్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

**– కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించిన పోలీస్ లు**

తాండూర్ ఫిబ్రవరి1 ప్రజా జ్యోతి :



వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం గౌతాపూర్ ప్రధాన రోడ్డు మార్గంలో గల అజార్ పాలిష్ యూనిట్లోని నీటి సంపులో పడి పసిపాప మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. కరన్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి బీహార్ రాష్ట్రం బేగం పూర్, పూర్ణిమ ప్రాంతానికి చెందిన ఎండి మేరాజ్, హసీనా భార్యా భర్త లిద్దరూ కలిసి గత ఆరు నెలలుగా చించోలి రోడ్డు మార్గంలోని అజార్ పోలీసులట్లో కార్మికుడిగా పని చేస్తున్నట్లు పోలీసులు వెల్లడిం చారు. ఇదిలా ఉండగా శనివారం రోజు కార్మికుడు మేరాజ్ పాలిష్ చేయడం కోసం బండలు తరలించే పనిలో ఉండగా పసిపాప తల్లి అయిన హసీనా వంట పనిలో నిమగ్నమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. అంత లోనే పసిపాప బయటికి ఆడుకునేందుకు వెళ్లిన పాప కోసం చుట్టుపక్కల గమనించి పరిశీలించగా ఎక్కడ లభించకపోవడంతో నీటి సంపులో చూడగా నీటి సంపులో పసిపాప పడి ఉందని చెప్పారు. తదుపరి పసిపాపను బయటికి తీసి తాండూర్ పట్టణ శివారులోని మత శిశు సంక్షేమ ఆసుపత్రికి తరలించగా అప్పటికే పసిపాప మృతి చెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారని వెల్లడించారు. విషయం తెలుసుకున్న కరన్ కోట్ పోలీస్ లు ఏఎస్ఐ రాజశేఖర్ సమక్షంలో పాలిష్ యూనిట్ వద్ద ప్రాంతాన్ని పరిశీలించినట్లు చెప్పారు. కార్మికుడు మెరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 13/2025 యు /ఎస్ 194 బిఎన్ఎస్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# ఆధునిక హంగులతో నూతన గ్రంధాలయాన్ని తీర్చిదిద్దుదాం

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి01(ప్రజా జ్యోతి)



ఆధునిక హంగులతో నూతన గ్రంధాలయాన్ని తీర్చిదిద్దుకుందామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ పట్టణ కేంద్రంలోని జిల్లా గ్రంధాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడుతూ వారికి కావలసిన అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. యువత అభ్యర్థన మేరకు గ్రంధాలయంలో అందుబాటులో ఉండే విధంగా రెండు కంప్యూటర్లను సమకూరుస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రంధాలయంలో మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. గ్రంధాలయ నూతన భవనానికి సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా సమాచార చిత్రపటాలను గోడలపై ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సురేష్ బాబుకు కలెక్టర్ సూచించారు. తాను కూడా సివిల్స్ కు ప్రిపేర్ అయ్యే సమయంలో గ్రంధాలయాల్లోనే అభ్యసించానని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు జిల్లా గంధాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, కార్యదర్శి సురేష్ బాబులు ఉన్నారు.

## పీవీ నరసింహారావు పార్క్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**– అధికారులకు ఆదేశాలు జారీచేసిన కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు**



కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ 6వ ఫేస్ లోని పీవీ నరసింహారావు పార్క్ ను కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు శనివారం పరిశీలించారు. పార్క్ యొక్క కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏఈ సాయి ప్రసాద్ కు ఆయన సూచించారు. అలాగే పార్కులో మౌలిక సదుపాయాలు గురించి స్థానికులను అడిగి ఆరా తీశారు. ఏమైనా సమస్య ఉన్న ఎడల వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ సాయి ప్రసాద్, నారాయణ రాజు, ఎం ఎస్ రావు, జిఎం రావు, సాంబశివరెడ్డి, రవీందర్ రెడ్డి, ఈశ్వర్, హరిప్రసాద్, రామస్వామి, సూర్య ప్రకాష్, రంగారావు, సోమేశ్, బసవ, దామోదర్, వెంకట్, ఉమాకాంత్, మాచర్ల శ్రీనివాస్, కొండలరావు, విష్ణు, మన్నే సురేష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి కృషి

**– కమిషనర్ పి.చంద్రశేఖర రావు**

అలంపూర్, ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి) :



మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ పి.చంద్రశేఖర రావు తెలిపారు. మున్సిపాలిటీ కార్యా లయంలో ఆయన శనివారం ప్రజా జ్యోతితో మాట్లాడారు. ఇదివరకు హైదరాబాద్ సెక్రటేరియట్ లో ఏఎస్ఓ గా పనిచేస్తూ ప్రమోషన్ మీద అల్లంపూర్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వార్డుల వారీగా సమస్యలు తెలుసుకునేందుకు సిబ్బందితో సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం తాగునీటి సమస్య, వీధిలైట్ల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపల్ అభివృద్ధి కోసం వచ్చిన నిధుల వివరాలు, జరుగుతున్న అభివృద్ధి పనులు వంటి విషయాలు తెలుసుకోవాల్సి ఉందన్నారు.

## లక్ష డబ్బులు వెయ్యి గొంతులు

**– ఎం. ఎస్. పి గ్రామ శాఖ అధ్యక్షులు బెజ్జంకి .రాజు మాదిగ**

చిన్నకోడూర్, ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి):



ఈనెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వేల గొంతుల్లో భాగంగా పద్మశ్రీ గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు .ఈ సందర్భంగా ఎంఎస్పి బెజ్జంకి. రాజు మాదిగ మాట్లాడుతూ ఈనెల 7న పద్మశ్రీ. మంద కృష్ణ మాదిగ. చేపట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల .సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సిద్దిపేట జిల్లా లోని కార్యవర్గంమాదిగ ఉపకులాల. ప్రజాస్వామిక వాదులు మనిషికో డప్పు ఊరికో బస్సు సిద్దగట్టుకొని భారీ పెద్ద ఎత్తున తరలివచ్చి.కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అన్నారు.

## చెరువులో గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

చెరువులో గల్లంతైన యువకుని మృతదేహం లభ్యమైన ఘటన నర్సాపూర్ రాయరావు చెరువు వద్ద శనివారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన నూనె రాకేష్ (32) భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా భార్య అయిన శారద నెల రోజుల క్రితం వారి పుట్టింటికి వెళ్ళింది. అప్పటినుండి రాకేష్ మనస్థాపంతో రోజు దిగులుగా భార్య,పిల్లల్ని గుర్తు చేసుకుంటూ మనోవేదనకు గురై గురువారం రాత్రి 11 గంటల సమయానికి రాయరావు చెరువులోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన తన సోదరుడు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బంది సమాచారం ఇవ్వడంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఎంత వెతికిన ఆచూకీ లభించకపోవడంతో గాలింపును నిలిపివేశారు. గురువారం రాత్రి నుండి శుక్రవారం సాయంత్రం వరకు చెరువు మొత్తం గాలించిన ఆచూకీ లభించలేదు.శనివారం మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాడి సహాయంతో గల్లంతైన మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.దీంతో పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఢిల్లీ బీహార్ రాష్ట్రాల ప్రజల కష్టాలను పట్టించుకోవాలి



రాయపోల్ ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి

ఢిల్లీ, బిహార్ రాష్ట్రల కోసమే 2025బి26 కేంద్ర బడ్జెట్ దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సితారామన్ దేశమంటే ఎన్నికలున్న రాష్ట్రాలే అన్నట్టు రాజకీయ ప్రయోజనలమెరకు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరం. 2024 బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కి ఇప్పుడు ఎన్నికలున్న రాష్ట్రాలు ఢిల్లీ, బిహార్ రాష్ట్రాలకు ఎక్కువ ప్రదాన్యత ఇచ్చి ఎదవిదిగా తెలంగాణకు ప్రదాన్యత ఇవ్వకపోవడం దారుణం. బిజెపి నుండి ఇద్దరు కేంద్ర మంత్రులుండి కేంద్ర బడ్జేట్ ద్వారా నిదులు రాబట్టు కొవడంలో దారుణంగా విఫలమయ్యారు. కేంద్రానికి మద్దతూ పలికిన జనతాదళ్ (యూ) బీహార్ లో గతేదాది 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానశ్రయాలు, మదుకల్ కాలేజీలు పొందారు. ఇప్పటి బడ్జెట్ లో మఖాన బోర్డు, మిథిలాంచల్ వెస్టర్న్ కోసి కెనాల్ ఐఐటి పాట్నా విస్తరణ,బిహార్ గ్రిన్ ఫిల్డ్ ఎయిర్ పోర్ట్స,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.కాని నమ్మి ఒట్లు వేసి గెలిపించిన తెలంగాణ ను మోసం చేశారు. దాసరి ఏగొండ స్వామి డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి.

## కొడంగల్ ప్రాంత అభివృద్ధికి భూ సేకరణ ప్రక్రియకు సహకరిస్తున్న రైతుల త్యాగం వెలకట్టలేనిది

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

కొడంగల్ ఫిబ్రవరి 01 ప్రజా జ్యోతి న్యూస్ :




శనివారం కొడంగల్ నియోజకవర్గం ప్రాంతంలో పారిశ్రామిక రంగాన్ని నెలకొల్పేందుకు భూసేకరణలో భాగంగా పోలేపల్లికి చెందిన 38 మంది రైతులకు కలెక్టరేట్ లోని విసి హాల్ నందు నష్టపరిహార చెక్కులను అందించి శాలువాలతో రైతులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... కొడంగల్ ప్రాంత అభివృద్ధికి భూ సేకరణలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మీరు ఆదర్శంగా మిగిలిపోతారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి సంకల్పంతో తమ ప్రాంత అభివృద్ధి చేయాలన్న కల మీ త్యాగాల వల్ల నెరవేర బోతుందని కలెక్టర్ అన్నారు. పరిశ్రమలు రావడం వల్ల తమ కుటుంబాల్లోని పిల్లలకు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం రావడం సాధ్యం కాదని అందువల్ల ఇతర దేశాలకు ఉద్యోగాల కోసం వెళ్తున్నారని ఆయన తెలిపారు. ముందు తరాలకు మన ప్రాంతంలోనే ఉద్యోగాలు పొందే దుకు అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, దుద్యాల్ మండలం తహసిల్దార్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మాల బంటి హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

**- దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ గెడ్డం**

రాయపోల్ ఫిబ్రవరి 1 ప్రజాజ్యోతి



మాల బంటి హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్, హైకోర్టు అడ్వకేట్, ఝాన్సీ గెడ్డం డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీలపై తీవ్రమైన దాడులు జరిగినప్పుడు చట్టప్రకారం ప్రభుత్వ అధికారులైన జిల్లా ఎస్పీ, కలెక్టర్ తక్షణమే స్పందించి బాధితుల కుటుంబాన్ని సందర్శించాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని ఆమె గుర్తుచేశారు. అధికారులకు దళితులపై ప్రేమ లేకపోయినా చట్టాన్ని మాత్రం తప్పకుండా గౌరవించి తీరాల్సిందేనని ఆమె హితవుపలికారు. చట్టానికి అతీతం ఎవరూ కాదని, మాల బంటి హత్య కేసులో చట్టప్రకారం నడుచుకోవాల్సిందిగా కోరుతున్నామని ఈ సందర్భంగా వివరించారు. అంతేకాకుండా హత్య కేసుపై నిజాయితీగల ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను నియమించి తగిన సమయంలోపు చార్జీషీట్ దాఖలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కుల హత్యల్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటివరకు జరిగిన కుల హత్యల అన్నిటి మీద ఒక ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి తక్షణమే నిందితులకు శిక్ష పడేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేనని సూచించారు. దీంతో పాటు బాధితులకు నష్టపరిహారంతో పాటు పునరావాస సౌకర్యాలు అందేటట్టు చూడాలని అన్నారు. మృతుడి తండ్రి, సోదరి, భార్య భార్గవిని దృష్టిలో పెట్టుకుని నష్టపరిహారంతో పాటు పునరావాసాన్ని కల్పించాలని కోరారు. కుల హత్యలకు సంబంధించిన ప్రత్యేక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తీసుకువచ్చి, ఇలాంటి సంఘటనలను ఆపగలిగే సామర్థ్యం రాష్ట్ర ప్రభుత్వానికి యంత్రాంగానికి ఉన్నా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం నేరమేనని పేర్కొన్నారు. ప్రధానంగా చట్టపరమైన చర్యల్ని తీసుకోవడంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన జిల్లా ఉన్నత స్థాయి అధికారులపై చట్టరీత్యా సెక్షన్ 4 కింద చర్యలు తీసుకోవాలని ఝాన్సీ గెడ్డం ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని చంపుతామని బెదిరించడం దారుణం బాధిత కుటుంబాన్ని చంపుతామని బెదిరించడం దారుణమని ఝాన్సీ గెడ్డం అన్నారు. 'మీ కొడుకు హత్య కేసును వాపసు తీసుకోవాలని. ఇందు కోసం రెండు కోట్లు ఇస్తాం ' అని నిందితుల తరఫున వారు బెదిరించారని, ఒప్పుకోకపోతే నిన్నూ, నీ కోడలిని చంపేస్తానంటూ హెచ్చరించి వెళ్లారని బంటి తండ్రి భయపడుతున్నారని ఝాన్సీ వెల్లడించారు. ఇప్పటికీ బాధిత కుటుంబానికి ప్రాణహాని వున్నందున తక్షణమే పూర్తిస్థాయి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని ఝాన్సీ గుర్తుచేశారు. అధికారుల మెతక వైఖరితో బాధిత కుటుంబ సభ్యులకు ఏదైనా హాని జరిగితే వారిదే బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- ఎన్నికల ప్రచారంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.**

**- రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం చాలా దారుణం**

**- వెంటనే రైతులకు రైతు భరోసా ఇవ్వాలి**

**- మండల సీనియర్ నాయకులు జీడిపల్లి బాగారెడ్డి.**

రాయపోల్ ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి :

రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మండల సీనియర్ నాయకులు జీడిపల్లి బాగారెడ్డి అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాలుగు గ్యారంటీలను అమలు చేస్తానని చెప్పి మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈరోజు రాష్ట్రంలో మండలానికి ఒక్క గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామానికి నాలుగు గ్యారెంటీలను అమలు చేసి మిగతా గ్రామాలకు మొండి సూచించడం కాంగ్రెస్ ప్రభుత్వం కు చెక్ చేయడానికి ఆయన అన్నారు, మండలంలోని 19 గ్రామాలు ఉంటే ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం ఇంతవరకు సమంజసం అని ఆయన అన్నారు పింఛన్ల పెంపు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని వృధా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రైతు భరోసా ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, యాసంగి సీజన్లోనైనా రైతు భరోసా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కానీ హామీలను



ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందన్నారు. దేవతలపై ప్రతిజ్ఞలు చేస్తూ ఆరు నెలల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం 13 నెలలు గడుస్తున్న హామీలన్నీ ఎక్కడ పోయాయని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం వృద్ధులకు రూ.4 వేలు, మహిళలకు రూ.2500, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# కేంద్ర బడ్జెట్.అంకెల గారడి లాగా ఉంది..!!

సిద్దిపేట( ప్రజా జ్యోతి)



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ లాగా ఉందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఎద్దేవా చేశారు. బడ్జెట్ రైలుకు అనేక ఇంజన్లు ఉన్నాయని దీంతో అది కాస్త పట్టాలు తప్పిందని అన్నారు. దేశంలో ద్రవయోల్బణం పేదరికం నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలు ఉండటంతో పాటు రోడ్లు నీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. నిరుద్యోగులు మహిళలు ఇలా అన్ని రంగాల వారికి మరోసారి కేంద్ర బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కేవలం బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి బడ్జెట్లో పెద్దపీట వేయడం కచ్చితంగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని అన్నారు. సిద్దిపేట జిల్లాలో రైలు రోడ్ల నిర్మాణానికి ఉపాధి రంగాల ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశంలో అధిక జనాభా కలిగి ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడితే తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయనుకుంటే బిజెపి ప్రభుత్వం ప్రజలను మళ్లీ చీకటి లోకి నెట్టేలా బడ్జెట్ ఉందని అన్నారు. ఎన్నడూ లేనిది వ్యవసాయ రంగాలపై రైతులపై కేంద్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తున్నదని అన్నారు. ఈ బడ్జెట్ సంపన్నులకు కొమ్ముకాసేలా బడ్జెట్ ఉందని అన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఫామ్ హౌస్ నుండి పాలన అసెంబ్లీకి పోనీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్**

రాయపోల్ ఫిబ్రవరి1 (ప్రజాజ్యోతి)

మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ లో పగటి కలలు కంటున్నారని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అనిల్ గౌడ్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో మాట్లాడుతూ పదేళ్లు ముఖ్యమంత్రిగా పరిపాలించిన కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఏం చేశారో ప్రజలకు తెలుసన్నారు. ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఫాంహౌస్ కు పరిమితం చేసిన కేసీఆర్‌లో మార్పు రాలేదని విమర్శించారు. అధికారం మళ్ళీ మాకు వస్తుందని, కాంగ్రెస్ ను పడగొడతామంటూ పగటి కలలు కంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిఅభివృద్ధిని జీర్ణించుకోలేకనే మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం జరుగుతుందన్నారు. ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు పథకాలను ప్రతి ఇంటికి అందించడం జరుగుతుంద న్నారు. బిఆర్ఎస్ నేతలకు పని లేక కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అధికారం కోల్పోవడం తో బిఆర్ఎస్ నేతలు ఏమీ మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదని ఎద్దేవా చేశారు. ఏడాది అభివృద్ధికే తట్టుకోని బిఆర్ఎస్ నేతలకు పదేళ్ల అభివృద్ధి చూస్తే మానసిక స్థితి కోల్పోవడం ఖాయమని ఎద్దేవా చేశారు.



## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు మొండిచేయి ఓట్లు సీట్లు బిజెపి ప్రధమ ప్రాధాన్యత

**- సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**

హుస్నాబాద్, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి):

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణాకు మరోసారి తీరని అన్యాయం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తెలిపారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు ఏవీ లేవని, బీహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభివృద్ధి, ప్రత్యేక నిధుల కేటాయింపుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, తెలంగాణ రాష్ట్రానికి ఐఐఎం ఐఐటీ,సైనిక్ పాఠశాలలు, కేంద్ర విద్యా సంస్థలు రావాల్సి ఉండగా అవేమీ పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ పార్లమెంటు సభ్యులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని అన్నారు. అంకెలతో ఆదాయపు పన్ను మినహాయింపు మధ్యతరగతికి పెద్ద ఊరట అని బీజేపీ చేస్తున్న ప్రచారం అవాస్తవమని తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టం అమలును బీజేపీ నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్నారు. ములుగులోని తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయానికి అరకొర నిధులు కేటాయించడం తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ సవతి తల్లి వైఖరికి నిదర్శనం అని తెలిపారు. ఆదిలాబాద్ లాంటి వెనుకబడ్డ జిల్లాలు బిజెపి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించినా కూడా వెనుకబడ్డ జిల్లాలకు ప్రత్యేక నిధులు, కేటాయింపులు బిజెపి సవతి తల్లి ప్రేమ చూపించిందని తెలిపారు. లక్షలాదిమంది యువకులకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రాజెక్టును మూలకు పడేయడం దారుణం అన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ముందడుగు వేయడంలో అవసరమైన నిధులను కేటాంచలేదని, మణుగూరు నుంచి రామగుండం రైల్వే లైన్ పై పట్టించుకోలేదని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి పట్టని విధంగా ఓట్లు సీట్లు మాత్రమే బిజెపి ప్రధమ ప్రాధాన్యతగా కనిపిస్తున్నదని విమర్శించారు.ఈ ఆర్థిక (2025–26) సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 50 లక్షల 65వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్ ను ప్రవేశపెట్టినా ఇందులో తెలంగాణకు ఒక పైసా కూడా ప్రత్యేకంగా కేటాయించకపోవడం తీవ్ర అన్యాయం అన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల్ని మరోసారి తీవ్ర నిరాశపర్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీహార్, ఢిల్లీ రాష్ట్రాలకు వరాల జల్లు కురిపించారన్నారు. పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్ట్ కు జాతీయ హోదానిచ్చి నిధులు కేటాయించాలనే తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్ ను పెడచెవిన పెట్టడం శోచనీయం అన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐఐఎం), మరికొన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)లు, సైనిక్ స్కూల్స్, కొత్తగా ఏర్పడిన జిల్లాలలో నవోదయ పాఠశాలల ఏర్పాటు ప్రస్తావనే లేకపోవడం శోచనీయం అన్నారు.



## యువజన కాంగ్రెస్ అధ్యక్షున్ని కలిసిన పవన్ కుమార్



నంగునూరు( ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివను సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ. అసెంబ్లీ ప్రెసిడెంట్ వాహబ్, సాదుల. సాయిప్రతాప్, బబ్బు, అజ్మత్ , రషీద్, సందీప్ యాదవ్ పాల్గొన్నారు.

## పాం హౌస్‌లో పగటి కలలు

**- కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్**

జగదేవపూర్: 01 ఫిబ్రవరి(ప్రజాజ్యోతి)



మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ లో పగటి కలలు కంటున్నారని కాంగ్రెస్ తిగుల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన జగదేవపూర్ లో మాట్లాడుతూ పదేళ్లు ముఖ్యమంత్రిగా పరిపాలించిన కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఏం చేశారో ప్రజలకు తెలుసన్నారు. ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఫాంహౌస్ కు పరిమితం చేసిన కేసీఆర్ లో మార్పు రాలేదని విమర్శించారు. అధికారం మళ్లీ మాకు వస్తుందని, కాంగ్రెస్ ను పడగొడతామంటూ పగటి కలలు అంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినట్లు చెప్పారు. కాంగ్రెస్ ఏడాది అభివృద్ధిని జీర్ణించుకోలేకనే మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం జరుగుతుందన్నారు. ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు పథకాలను ప్రతి ఇంటికి అందించడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ నేతలకు పని లేక కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ నేతలు ఏమీ మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదని ఎద్దేవా చేశారు. ఏడాది అభివృద్ధికే తట్టుకోని బిఆర్ఎస్ నేతలకు పదేళ్ల అభివృద్ధి చూస్తే మానసిక స్థితి కోల్పోవడం ఖాయమని ఎద్దేవా చేశారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నంగునూరు( ప్రజా జ్యోతి )



నంగునూరు మండలం కోనాయిపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రామ దేవి. అలయ పుజారులు న్యాయమూర్తికి స్వాగతం పలికినారు దర్శనం అనంతరం తీర్థ ప్రసాదములు అందజేసి సన్మానించడం జరిగింది . ఆఫీస్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

# అంతకపేట ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈఓ రంగా

హుస్నాబాద్, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి):

అంతకపేట ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి గుగులోతు రంగా శనివారం సందర్శించి పాఠశాలలో చేపడుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలను ఈవీఎస్ ప్రాజెక్టు వర్క్ లను పరిశీలించారు. పూర్వకాలంలో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఎలా ప్రయాణించారు అని అడగగా విద్యార్థులు రాయకుంట దీక్ష, కొంకట శ్రీశాంత్, నార్లపురం వర్షిని, పూదరి అనన్య పూర్వకాలం నుండి ఇప్పటివరకు వివిధ రకాల వాహనాలను ఉపయోగిస్తున్నారని వాటిలో కొన్ని నేల మీద ప్రయాణిస్తాయని మరికొన్ని గాలిలో ప్రయాణిస్తాయని మరికొన్ని నీటిలో ప్రయాణిస్తాయని తెలిపారు. మేము నేల మీద నడిచే వాహనాలను, మా ప్రాంతంలో ఉపయోగించే వాహనాలను తయారు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా దగ్గరగా ఉండే ప్రదేశానికి నడిచి వెళ్తారు సైకిలు, ఆటో, పడవ, గుర్రపు బండి, ఎద్దుల బండి కూడా ఉపయోగించడం జరుగుతుందన్నారు. దూరంగా ఉండే ప్రాంతాలకు బస్సు, రైలు, కారు, మోటర్, సైకిల్ వంటి వాటిల్లో వెళ్తారన్నారు. చాలా దూరప్రాంతాలకు, విదేశాలకు విమానాలలో ఓడల్లో ప్రయాణిస్తారన్నారు. మాది వ్యవసాయ ప్రాంత గ్రామం కాబట్టి వ్యవసాయానికి సంబంధించిన పనులు చేసి సందర్భంలో మా ప్రాంతంలో ఎక్కువగా ఎద్దుల బండిని ఉపయోగించడం జరుగుతుందని కాబట్టి మేము బంకమట్టి తోటి ఎద్దులను తయారుచేసి, ఎద్దుల బండిని కూడా తయారు చేయడం జరిగిందన్నారు. అలాగే మా దగ్గరి ప్రాంతమైనటువంటి కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయానికి ఎద్దుల బండి తోటి జాతరకు వెళ్తామని చాలా ఆనందంగా సంతోషంగా పాటలు పాడుకుంటూ వెళ్లడం



జరుగుతుందని అట్టల తోటి ఈ ఎద్దులను, ఎద్దుల బండిని తయారు చేయడం మట్టితోటి ఎద్దులను తయారు చేయడం చాలా సంతోషంగా అనిపించిందని తెలిపారు. విద్యార్థుల యొక్క నైపుణ్యాలను మండల విద్యాధికారి రంగా భవిష్యత్తులో మంచి స్థానంలో ఎదుగుతారని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ప్రాజెక్టు వర్క్ గైడు టీచర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భానోతు మోహన్ నాయక్ విద్యార్థులకు ఎలాంటి ప్రాజెక్టు వర్క్ ఇచ్చినా కూడా చాలా చక్కగా చేసుకోవడం జరుగుతుందని వారి నైపుణ్యాన్ని గుర్తించి ప్రాజెక్ట్ వర్క్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పాఠశాల విద్యార్థులను అభినందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మధుసూదనాచారి, వినిత, రమేష్, సీఆర్పీలు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శనేశ్వర స్వామికి తిల తైలాభిషేక పూజలు పరమ శివునికి రుద్రాభిషేకాలు

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 01 ప్రజా జ్యోతి

బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక తిల తైల పూజలు నివాహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాఘమాసం శనేశ్వర స్వామిని పూజించినా,ఆరాధించినా విశేష ఫలితం ఉంటుందని అన్నారు.శనివారం వివిధ జిల్లాల వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తిలతైలబిషగా పూజలు నిర్వహించారని వారు తెలిపారు.ఆల ఆవరణలో బ్రహ్మసూత్రం గల పరమశివుని దర్శనం చేయడం ఎంతో పుణ్య ఫలితమని ఆయన అన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే సామూహిక రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో చైర్మన్ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకర్, పుల్లయ్య, వీరశేఖర్ అర్చకులు శాంతి కుమార్, ఉమా మహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# పది,ఇంటర్ విద్యార్హతలతో ఉద్యోగాలు వారియర్స్ డిఫెన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన.

ప్రజా జ్యోతి నర్వ మండలం,ఫిబ్రవరి - 1

పదో తరగతి మరియు ఇంటర్ విద్యార్హతలతో మూడు రంగాలలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఎం ఆంజనేయులు, ఆర్మీ సిబ్బంది వివరించారు.శనివారం వారియర్స్ డిఫెన్స్ అకాడమీ నారాయణపేట వారి ఆధ్వర్యంలో నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు రక్షణ శాఖలోని ఉద్యోగాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ శాఖలోని ఉద్యోగాల పై అవగాహన, త్రివిధ దళాలైన ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు వాటికి కావలసిన విద్యార్హతల గురించి




అవగాహన పెంచుకోవాలని సూచిం చారు. ఇందుకు గాను వేసవిలో నిర్వహించే ఉచిత శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకొని విజయం సాధించాలని ఆయన సూచించారు. దేశానికి సేవ చేసే అద్భుతమైన అవకాశం వినియోగించు కోవాలని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు మన్యం, ఉపాధ్యాయులు మల్లేష్, వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఎం.ఆంజనేయులు, ఆర్మీ, వారి సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కండేయ స్వామి చిత్రం వేసిన రామకోటి రామరాజు

- చరిత్రలో నిలిచిన గొప్ప శివభక్తుడు మార్కండేయ స్వామి
- ఓం నమఃశివాయ మంత్రంతో దీర్ఘాయుషు పొందినాడు.

రాయపోల్ ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి



మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించు కొని అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా మార్కండేయ స్వామి చిత్రాన్ని చిత్రించి శనివారం నాడు రామ కోటి కార్యాలయం లో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామ రాజు ఈ సందర్బంగా మాట్లాడుతూ మార్కండేయుడు అల్పా యుష్ కలవాడు. అనుక్షణం ఓం నమఃశివాయ అనే పంచాక్షరీ మంత్రాన్ని పటించడం వల్ల మార్కండేయుడు దీర్ఘాయుషు పొందా రన్నారు. ప్రతి ఒక్కరూ ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని పటించాలని కోరారు.

# రాయపోల్ మండలం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక.





రాయపోల్ ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీ ని జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మైస రాములు, జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు చేబర్తి యాదగిరి ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ రాయపోల్ మండల అధ్యక్షులు వడ్డేపల్లి గ్రామానికి చెందిన అయ్యగల్ల రవిని, ఉపాధ్యక్షులుగా మంతూర్ గ్రామానికి చెందిన బందారం సంతు, రాయపోల్ కు చెందిన మాసాన్ పల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా టెంకంపేట నర్సింలు, కొత్తపల్లి గ్రామానికి చెందిన మల్లేశం, కోశాధికారిగా రాంసాగర్ గ్రామానికి చెందిన కొనింటి లక్ష్మణ్, సలహాదారులుగా ఉషనగల్ల శ్రీనివాస్ (ఆంధ్రప్రభ), తాజా మాజీ సర్పంచ్ రామోల్ల స్వామి,గజ్వేల్ రాం చంద్రం,మన్నే గణేష్( ప్రజాకలం), ఉషనగల్ల నర్సింలు లు ఎన్నికయ్యారు. అనంతరం లక్ష డప్పులు, వేల గొంతకలు వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం నూతన మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ హక్కుల కోసం పోరాడుతూ మాదిగ జాతిని అందరిని ఏకం చేసి ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు,వేల గొంతుల సభకు మండలం నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలకు, ఎస్సీ కాలనీ రోడ్ల నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- రోడ్ల నిర్మాణాలకు 16 కోట్లు మంజూరు
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

వనపర్తి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి):

నియోజకవర్గంలోని తండాలు,SC కాలనీలలో రోడ్ల నిర్మాణానికి 16 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం GOలు జారీ చేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధుల మంజూరికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గిరిజన తండాలకు, ఎస్సీ కాలనీలలో రోడ్ల నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలతో కూడిన అభ్యర్థనలకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు 16 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ జీవోలను జారీ చేసిందని ఆయన తెలిపారు. దీంతో



నియోజకవర్గం పరిధిలోని పలు తండాలకు రహదారుల నిర్మాణం, నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# పాఠశాలలో సెల్ ఫోన్లు వాడితే కఠిన చర్యలు



- రెండు సెల్ ఫోన్లను సీజ్ చేసిన డీఈఓ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 01 ప్రజా జ్యోతి

పాఠశాల గదిలో సెల్ ఫోన్ లు ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తెలిపారు.శనివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా తరగతి గదిలో సెల్ ఫోన్ లో మాట్లాడుతున్న ఇద్దరు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారి సెల్ఫోన్లను స్వాదినం చేసుకుని సీజ్ చేశారు.ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ తరగతి గదిలో సెల్ఫోన్లో ఉపయోగిస్తే విద్యాబోధనపై ప్రభావం చూపుతోందన్న అంశంపై రాష్ట్ర విద్యాశాఖ గతంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. తరగతి గదిలో సెల్ఫోన్లను ఉపయోగిస్తే విద్యార్థుల



ఏకాగ్రత బోధన పై ప్రభావం చూపుతుందన్న కనీస స్పృహ ఉపాధ్యాయులకు లేకపోవడం ఏంటని ప్రశ్నించి ఉపాధ్యాయుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇకనుంచి పాఠశాలలలో, తరగతి గదులలో ఉపాధ్యాయులు సెల్ఫ్ ఫోన్లో మాట్లాడం నిషేధమని, సిసిఏ మార్గ దర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని,ఉపాధ్యాయులు తమ సెల్ఫోన్లను ప్రధానోపాధ్యాయుని కార్యాలయం లోనే వినియోగించు కోవాలన్నారు. అనంతరం తాడూరు మండల కేంద్రంలోని ప్రాథమి కోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా బోధనలను సమర్థవంతంగా అమలు చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. డిఈఓ వెంట మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, సూపరింటెండెంట్ నాగేందర్‌లు ఉన్నారు.

# కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు



చేవెళ్ల ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):

మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు చేవెళ్ల బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. శనివారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో పర్యటించేందుకు హైదరాబాద్ నుంచి చేవెళ్ల మీదుగా వెళ్తున్న బిఆర్ఎస్ మాజీ మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డిలకు చిట్టెంపల్లి గేటు వద్ద చేవెళ్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అంతారం మాజీ సర్పంచ్ సులోచన అంజన్ గౌడ్ బిఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి స్థానిక నాయకుల తో కలిసి ఘన స్వాగతం పలికారు. కేటీఆర్ ను శాలువలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని, బిఆర్ఎస్వి నియోజక వర్గ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, గుడిపల్లి



శేఖర్ రెడ్డి, గోనే కరుణాకర్ రెడ్డి, దండు సత్యం, శేరి రాజు, ఆరిఫ్ మియా, ఎల్లన్న, మాజీ సర్పంచులు వెంకటయ్య, గోపాలకృష్ణ, మాధవరెడ్డి, తలారం శేఖర్, రాఘవేందర్ రెడ్డి, మహమ్మద్ ఆసిఫ్, పృథ్వీ, వీరస్వామి, గోపాలకృష్ణ, పాండు గౌడ్, వీరాంజనేయులు, శ్యామ్ రావు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు.. రైతులకు అన్యాయం

- మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ల సోమిరెడ్డి

నంగునూరు (ప్రజా జ్యోతి)



పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మాజీ మార్కెట్ కమిటీ. చైర్మన్ సోమిరెడ్డి విమర్శించారు కేంద్ర బడ్జెట్ తూర్పు రాష్ట్రాలకు వెళ్లిందని దక్షిణాది రాష్ట్రాల వైపు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చూడలేదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణ ప్రభుత్వంపై పక్షపాతం చూపుతుందని తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టులకు బడ్జెట్‌లో కేటాయి ంపులు లేవని ఆరోపించారు. రాష్ట్రానికి బడ్జెట్ లో నిధులు కేటాయించక పోతే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ఎంపీలు ఏం చేస్తున్నారని తెలంగాణ ప్రజలకు బీజేపీ కాంగ్రెస్ ఎంపీలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు పబ్లిక్ సెక్టార్ స్థానంలో ఉపాధి కల్పన కోసం చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి కానీ పరిశ్రమలకు బడ్జెట్ లో కేటాయించక పోవడం విచారకరమన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వలేదని విద్యా ఉపాధి అవకాశాలతోనే పేదరికాన్ని రూపు మాపవచ్చు కానీ వాటికి బడ్జెట్ లో ప్రాధాన్యం లేదని విమర్శించారు తెలంగాణ రాష్ట్రం ఈ బడ్జెట్ లో తీవ్ర అన్యాయం జరిగింది అన్నారు.

# కొనసాగుతున్న సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్

- టాస్ వేసి ఆటని ప్రారంభించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు అశోక్ గౌడ్



నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్లే గ్రౌండ్ ఆవరణలో జరుగుతున్న సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ కు శనివారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నర్సాపూర్ ఎన్జిఓ వర్సెస్ ఎమ్.ఎస్ అకాడమీ సంగారెడ్డి ఇరు వర్గాల మధ్య జరిగే పోటీకి టాస్ వేసి మ్యాచ్ నీ ప్రారంభించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, రషీద్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# పాలెం వెంకన్న ఆలయానికి బీరువా,హుండీ బహూకరణ

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి



బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల అలవేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామికి జటా ప్రోలు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వలిపి మురళీధర్ రావు ప్రభావతమ్మ దంపతులు స్వామివారి మొక్కు తీర్చుకొనుటకు లక్ష రూపాయల విలువగల హుండీ మరియు రెండు బీరువాలను శనివారం దేవాలయ కార్యనిర్వాహన అధికారి సిహెచ్. రంగారావుకు ఆలయం లో బహూకరించారు. అనంతరం ప్రధానార్చకులు కురవి రామా నుజాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం చేసారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 01 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ హార్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యక్షతన అంజయ్య ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల కళాశాల కమిటీ అధ్యక్షుడు హరికృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధిలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని విద్యార్థులకు, అధ్యాపక బృందానికి తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కృష్ణ తేజ, మహేష్, వైస్ ప్రిన్సిపాల్ సీనియర్ లెక్చరర్ కోదండరాం, అధ్యాపకులు, జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు భీమన్న

యాలాల్ ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి



యాలాల కాంగ్రెస్ మాజీ మండలా ధ్యక్షులు భీమయ్య పుట్టిన రోజు వేడుకలను శనివారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు శ్రీధర్ శాలువాతో పూలదండతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో రాజకీయ రంగంలో మరింత రాణించి ఉన్నత పదవులు చేపట్టి యాలాల్ మండల కీర్తి ప్రతిష్టలు మరింత పెంచాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీలో మరింత ఉన్నత స్థాయికి చేరాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు కలల్ చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

రాయపోల్ /దౌల్తాబాద్, ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి:



విద్యార్థులు కష్టపడి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాధికారి కనకరాజు అన్నారు. శనివారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ఎల్లవేళలా సందేహాలను నివృత్తి చేస్తూ ప్రతి పాఠ్యాంశాన్ని రివిజన్ చేస్తూ విద్యార్థులకు ప్రోత్సహించాలని సూచించారు. కనీసం పాఠశాల నుండి పదిమంది విద్యార్థులు 10 జిపిఎ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దశరథం, సిఆర్పి రాజు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యల పై పోరాటాలకు సిద్ధం కావాలి

- సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్
- ఫెడరేషన్ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి
- సంఘానికి సభ్యత్వ నమోదు కీలకం
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



కుత్బుల్లాపూర్ ఫిబవరి 1(ప్రజా జ్యోతి )

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమాలు తప్పవని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరిన్ని గడ్డు పరిస్థితులు వస్తాయని, ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. శనివారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఫెడరేషన్ స్థానిక ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాను రాను జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. రాబోయే ఒకటి, రెండు నెలలు జర్నలిస్టులకు కీలకమని, ఎందుకంటే అక్రెడిటేషన్ కార్డులను బాగా తగ్గిస్తారనే ప్రచారం జరుగుతోందని అన్నారు. అక్రెడిటేషన్లు తగ్గిస్తే ఊరుకునేది లేదని, రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ బలోపేతానికి ప్రతి జిల్లా, నియోజకవర్గాల్లో జర్నలిస్టులంతా కలిసిరావాలని, ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా సంయుక్త కార్యదర్శి వంగాల వెంకన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు జి. జమున, ఓరుగంటి సుభాష్, పి.వెంకన్న, వై.అశోక్.ఎ.రాములు, పి. శశి, జి.క్రాంతి, వై.యాకస్వామి తదితరులు పాల్గొన్నారు. అడ్ హాక్ కమిటీ ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తుంగతుర్తి నియోజకవర్గం అడ్ హాక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక్కెంది. కన్వీనర్‌గా వంగాల వెంకన్న(జ్యోతి దిన పత్రిక) ,కో-కన్వీనర్లుగా పల్లా సత్యనారాయణ (సూర్య), అబ్బగాని వేణు (తెలంగాణవార్త),షేక్ జాని ఎన్నికయ్యారు. అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గం మహాసభ, నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియను జరపాలని సమావేశం తీర్మానించింది.

# మాదిగల డప్పుల మహా ప్రదర్శనతో ప్రభుత్వం దిగి రావాలి

- కొలెపాక వెంకట్ మాదిగ
- లక్షల డప్పులు,వేల గొంతుకలను జయప్రదం చేయండి డప్పు రామస్వామి
- జగద్గిరిగుట్టలో ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన
- పి గణేష్ ఎం జె ఎఫ్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు




కుత్బుల్లాపూర్ ఫిబవరి 1(ప్రజా జ్యోతి )

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 7లో ఎల్బీ స్టేడియం వద్ద జరిగే లక్ష డప్పులు.. వేల గొంతుకల ప్రదర్శన లో మాదిగలు.. వర్గీకరణకు అనుకూలంగా ఉన్న యావత్ ప్రజానీకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేలా దిగ్విజయం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్.. ఎం జె ఎఫ్ నాయకులు కొలెపాక వెంకట్ మాదిగ ప్రదర్శనకు తరలి వెళ్లేందుకు తన వంతుగా 10 డప్పులను బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయమైన ఎస్సీ వర్గీకరణపై 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్ ను కొంతమంది వర్గీకరణ వ్యతిరేక శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఈనెల 7న నగరంలో జరిగే మహా పదర్శనకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. అంతకు ముందు భారీగా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం డప్పు రామస్వామి, ఎం జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, జాతీయ నాయకులు ముక్కర్ల లాలయ్య, కొలెపాక వెంకట్, మేడ్చల్ జిల్లా కన్వీనర్, జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పి. గణేష్, నాగేశ్వర్ రావు, శ్రీశైలం, రాగల ఆనంద్, డి. రమేష్, రవీందర్, స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు దేశపాక లింగయ్య, బి. యాదగిరి, అల్వాల భాస్కర్, డి. మల్లేష్, అనిల్ చెవిటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సమస్యను సకాలంలో గుర్తిస్తే మరణాల సంఖ్య తగ్గుతుంది..డాక్టర్ రామచంద్ర

కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :




ప్రజలకు ఏ అవసరం వచ్చినా ముందుండి సమాజ సేవ చేస్తున్న పరిటాల యూత్ అసోసియేషన్ సభ్యులు అభినందనీయులని హోలిస్టిక్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి.ఎస్ రామచంద్ర అన్నారు. శనివారం అసోసియేషన్ సభ్యులు ఆసుపత్రిలో ఆయనను కలిసి మెమొంటోను భహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో హృద్రోగ మరణాలు పెరిగిపోతున్నాయని, దీనికి కారణం జీవన శైలి మార్చుకోకపోవడమే కారణమని అభిప్రాయపడ్డారు. ఆధునిక బిజీ జీవితంలో ఆరోగ్యం పట్ల అశ్రద్ధ ఎక్కువైపోతుందని, సమస్య వచ్చినపుడు సకాలంలో వైద్యులను సంప్రదిస్తే చాలావరకు మరణాల సంఖ్యను తగ్గించవచ్చన్నారు. మా ఆసుపత్రిలో అతి తక్కువ ధరలకు పరిక్షలు నిర్వహించడమే కాకుండా తరచూ ఉచితంగా మెడికల్ క్యాంప్‌లను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిటా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గుంటుపల్లి వంశీకృష్ణ, కావూరి మౌలీశ్వర్, శ్రీనివాస్, కాజా వెంకట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న షాపూర్ గ్రామాన్ని పంచాయతీ గా ప్రకటించాలి

**- గ్రామా పంచాయతి ముద్దు-మున్సిపాలిటీ వద్దు**
**- అంటూ గ్రామస్తుల నిరసన**

మొయినాబాద్ ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి )



చిన్న షాపూర్ గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రకటించాలని గ్రామస్తులు ప్లకార్డులు(బ్యానర్స్) పట్టుకొని పంచాయతీ ముద్దు-మున్సిపాలిటీ వద్దు అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని పెద్ద మంగళారం గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ ప్రకటించడంతో వాటి అనుబంధ గ్రామమైన చిన్న షాపూర్ ను మున్సిపాలిటీ కలపొద్దని,ప్రత్యేక గ్రామ పంచాయతీ గా ప్రకటించాలని శనివారం గ్రామస్తులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. గ్రామానికి ప్రత్యేక రెవెన్యూ పరిధి ఉందని,కావున పెద్ద మంగళారం మున్సిపాలిటీలో కలిపితే తమ గ్రామం అన్ని విధాలుగా నష్ట పోతుందని, గ్రామ అభివృద్ధి కుంటు పడుతుందని, ఇప్పటివరకు అనుబంధ గ్రామంగా ఉండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, గ్రామంలో కనీసం సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ సరిగా లేవని, గ్రామంలో నిరుపేద కుటుంబాల శాతం ఎక్కువని, కనీస సొంత గృహాలు కూడా లేని వారు ఉన్నారని, హై వే రోడ్డుకు అనుకొని ఉన్న అనుబంధ గ్రామంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, గ్రామానికి సరైన లింక్ రోడ్లు ఉన్న వాటిని పాలకులు పట్టించు కోలేదని, మా గ్రామాన్ని పంచాయతీ గా ప్రకటిస్తే అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని వారు డిమాండ్ చేశారు. కార్య క్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలను మోసం చేస్తున్న పార్టీ బిజెపి ఎన్ఎస్ఐ నాయకులు దేవరాల రాకేష్ యాదవ్

మొయినాబాద్ ఫిబ్రవరి 01( ప్రజా జ్యోతి )



మొయినాబాద్ మండల్ లోని జేబీఐటి కళాశాల వద్ద కేంద్ర ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ గారి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఐ నాయకులు దేవరాల రాకేష్ యాదవ్ మాట్లాడుతూ ఇన్కమ్ టాక్స్ అని అనేకసార్లు అంటున్నారు గానీ ఇన్కమ్ గ్రోత్ గురించి ఒక్కసారి కూడా ఆలోచన చేయలేదు. ఉదాని పేరుతో 120 డెస్టినేషన్లు ప్రారంభిస్తా అని చెప్పారు కానీ ప్రారంభించలేదు ఈరోజు హైదరాబాద్ నుంచి ప్రయాగ్రాట్ వెళ్లాలంటే లైట్ చార్జీలు 5000 నుంచి 6000 గతంలో ఉన్నది కానీ ఈ కుంభమేళా మొదలైన ఖండించి 20 నుంచి 25 వేల వరకు అంటే నాలుగు నుంచి ఐదు శాతం పెరిగినప్పటికీ ఇంతవరకు దానిపైన భారతీయ జనతా పార్టీ ఎందుకు నోరు మెదపడం లేదు అంటే దీన్నిబట్టి హిందువులకు సంబంధించినటు వంటి కార్యక్రమాల పై కూడా భారతీయ జనతా పార్టీ వ్యాపారాలు చేస్తున్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఎప్పుడు లేని ప్రేమ ఈరోజు బీహార్ పైన కొత్తగా సవతి తల్లి ప్రేమ బిజెపికి గుర్తు వచ్చింది అంటే ఈ సంవత్సరము బీహార్లో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఆ రాష్ట్రానికి మక్కాన్ బోర్డ్, ఫీల్డ్ ఎర్పోర్ట్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్ ఈ సంవత్సరము వాళ్లకి కేటాయించింది. మీరు ఎన్ని చేసినా కూడా బీహార్ లో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండాని భారతీయ జనతా పార్టీ మోసాలు ప్రజలన్నీ గమనిస్తున్నారు మీకు తగిన గుణపాఠం చెప్తారు అని చెప్పి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఐ నాయకులు రమేష్, వైనాల రుద్ర మహంతి, ప్రణీష్, చందు, హనుమంతు మరియు ఇతర ఎన్ఎస్పి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జింకాలవాడ హత్యకేసును 24 గంటల వ్యవధిలోనే చేదించిన బాలానగర్ పోలీసులు

**- హత్యకు పాత కక్షలే కారణం...బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ వెల్లడి**

బాలానగర్, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :



జింకాలవాడలో గురువారం జరిగిన హత్య కేసును బాలానగర్ పోలీసులు, ఎస్ఓటితో సంయుక్తంగా కృషిచేసి 24 గంటల వ్యవధిలోనే ఛేదించారు. హత్యకు సంబంధించిన నలుగురిని అరెస్ట్ చేశారు. శని వారం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఐపీస్, మాట్లాడుతూ హత్యకు గురైన వ్యక్తి కత్తి కృష్ణ గౌడ్ (35)గా గుర్తించినట్లు తెలిపారు. నిందితులను విచారించగా పాత కక్షలే హత్యకు దారితీసినట్టు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే ఓ గొడవలో ఆకుల కృష్ణ ముదిరాజ్ పై గతంలో మృతుడు కృష్ణ గౌడ్ దాడికి పాల్పడ్డాడు. దీన్ని మనసులో ఉంచుకున్న ఆకుల కృష్ణ ముదిరాజ్ తన మిత్రుడైన గంబు శంకర్ గౌడ్ తో పాటు జి. నరేష్, మాదారబోయిన రవితో కలిసి బుధవారం రాత్రి కృష్ణ గౌడను దారుణంగా కొట్టి హత్య చేసి శవాన్ని జింకాలవాడలో పడేసి పారి పోయారు. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు, సీఐ నర్సింహా రాజు నేతృవంలో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక నైపుణ్యం, ఇంటెలిజెన్స్ ఇన్పుట్ల ను ఉపయోగించి, క్రైమ్ బృందం నిందితులను గుర్తించి 24 గంటల వ్యవధిలోనే నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ సురేష్ కుమార్, బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు నెత్రుత్వంలో కేసును చాకచక్యంగా గంటల వ్యవధిలో చెందించిన బాలానగర్ పోలీసులను, ఎస్ఓటి సిబ్బందిని అభినందించారు.

# 'వాచో స్టోరీ టెల్లర్స్ కాంక్లేవ్'ను హైదరాబాద్ కు తీసుకొచ్చిన డిష్ టీవీ

ముషీరాబాద్, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :

కోల్ కతాలో ప్రారంభ ఎడిషన్ యొక్క విజయాన్ని ఆధారంగా చేసుకొని, డిష్ టీవీ యొక్క ఓటీటీ ప్లాట్ఫారమ్ వాచో తన మార్గదర్శక చొరవ అయిన 'వాచో స్టోరీటెల్లర్స్ కాంక్లేవ్'ను హైదరాబాద్ కు తీసుకు వచ్చినట్లుడిష్ టీవీ ఇండియా లిమిటెడ్ సీఈఓ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్ దోభాల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రెండవ ఎడిషన్ వాచో తన మిషన్ను కొనసాగిస్తూ చిత్రనిర్మాతలు, కంటెంట్ సృష్టికర్తలను శక్తివంతం చేయడం ద్వారా కంటెంట్ సృష్టిని విప్లవాత్మకంగా మార్చేందుకు, విస్తృత ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వడానికి, సహకరించడానికి, వారి కథనాలను ప్రదర్శించడానికి విశేష అవకాశాలను అందిస్తోందని అన్నారు. వాచో స్టోరీటెల్లర్స్ కాంక్లేవ్ ఫిల్మ్ మేకర్లు, కంటెంట్ క్రియేటర్ల కోసం సమాన అవకాశాలను అందించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. ఇది ప్రేక్షకులతో కనెక్ట్ కావడానికి, వారి ప్రత్యేకమైన కథలను పంచుకోవడానికి అభివృద్ధి చెందుతున్న అలాగే ముందు నుండి స్థిరపడిన ప్రతిభకు తాజా అవకాశాలను అందిస్తుందన్నారు. హైదరాబాద్ ఎడిషన్లో అనిల్ రావిపూడి, సందీప్ కిషన్, సునీత తాటి, బరద్వాజ్ రంగన్, సాయి రాజేష్, నంద కిషోర్ ఈమాని వంటి ప్రముఖ చిత్ర నిర్మాతలు సృష్టికర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా కంటెంట్ సృష్టికర్తలను శక్తివంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

# ఆదాయ పన్ను పరిమితి 12 లక్షలకు పెంచడం హర్షనీయం



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 01 ప్రజా జ్యోతి

కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో మధ్యతరగతి ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు కల్పించే నిర్ణయం తీసుకుందని, ఉద్యోగుల పన్ను చెల్లింపు పరిమితి 12 లక్షల రూపాయలకు పెంచడం హర్షనీయమని జిల్లా పిఆర్టియు నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు జి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్.సాయి రెడ్డిలు అన్నారు. పన్ను చెల్లింపు స్లాబ్ పరిమితిని గత 10 ఏండ్ల నుంచి పెంచక పోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులకు పన్ను భారం విపరీతంగా పెరిగిందని, వస్తు ధరలు కూడా నియంత్రణ చేస్తే బాగుంటుందని ప్రతి వస్తువు పైన జీఎస్టీని తగ్గించాలని, ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనం పెంచుతున్నప్పటికీ అదే స్థాయిలో పన్ను చెల్లింపు లేకపోవడంతో పెరిగిన వేతనం పన్ను రూపంలో కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తుందని ఆయన అన్నారు.

# మానవ అక్రమ రవాణా అరికడదాం

**- హెడ్ కానిస్టేబుల్ ఆలిమొద్దీన్**




మోమిన్ పెట్ ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)

మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే పెద్ద నేరమని దానిని అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎ ,హెచ్, టి ,యు ,హెచ్ ,సి, హెడ్ కానిస్టేబుల్ , ఆలిమొద్దిన్ అన్నారు శనివారం, మోమిన్ పెట్, మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానవ అక్రమ రవాణా పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లలు మహిళలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కొత్త వ్యక్తుల మాయ మాటలు నమ్మరాదని వారు సూచించారు అనుమానం ఉంటే 100 నంబర్కు ఫోన్ చేయాలని అన్నారు ఎవరు కూడా అధైర్య పడవద్దు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలు

చేవెళ్ల ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):

చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1955వ సంవత్సరంలో ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఈనెల 16న అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకల ఉత్సవ కమిటీ శనివారం పూర్వ విద్యార్థుల ఆహ్వాన కరపత్రాన్ని విడుదల చేశారు. చేవెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఫిబ్రవరి 16 ఆదివారం 9 గంటల 45 నిమిషాలకు జాతీయ గీత ఆలాపనతో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఈ అపూర్వ కలయికకు హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని స్వర్ణోత్సవ వేడుకల కమిటీ తెలిపింది.

## తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు తీవ్ర అన్యాయం

**– కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :**



ఎప్పటి మాదిరే తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ విమర్శించారు. మోడీ దేశానికి ప్రధానమంత్రి లా కాకుండా ఇంకా ఓ రాష్ట్రానికి ముఖ్య మంత్రి అనే భావిస్తున్నారని రమేష్ ధ్వజ మెత్తారు. ప్రత్యర్థి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ప్రతిసారి మొండిచేయి చూపటం మోడీకి అలవాటుగా మారింద న్నారు. మోడీ చేతుల్లో కీలు బొమ్మగా మారిన నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కనీస స్థాయిలో కూడా నిధులు విదల్చలేదని విమర్శించారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేసి పోయిందని అలాంటి పరిస్థితుల్లో మోడీ రాష్ట్రానికి పెద్దన్నలా ఉండి నిధులు కేటాయించి ఆదుకోవాల్సింది పోయి పెద్ద మొండి చేయి చూపించారని రమేష్ తీవ్రంగా విమర్శించారు. భవిష్యత్తులోనైనా మోడీ ఇలాంటి పక్షపాత ధోరణిని విడనాడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఈ బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకుందని ఆశలన్నీ అడియాసల య్యాయన్నారు. ఏ ఒక్క శాఖకు కనీస స్థాయిలో నిధులు కేటాయింపు జరగలేదని పేర్కొన్నారు.

## హైదరాబాద్ గచ్చిబౌలిలో కాల్పులు కలకలం

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 01(ప్రజాజ్యోతి):**



గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో గచ్చిబౌలిలో కాల్పులు కలకలం రేపాయి. పోలీసులపై ఓ దొంగ కాల్పులు జరిపాడు. పబ్‌కు వచ్చిన దొంగను పట్టుకునేందుకు పోలీసులు యత్నించారు. ఈ క్రమంలో దొంగ కాల్పులు జరపడంతో కానిస్టేబుల్ వెంకట్రెడ్డి, బౌన్సర్కు గాయాలయ్యాయి. ఎట్టకేల కు దొంగను పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ‘మన డప్పు మన పాట’ నినాదంతో మాదిగలంతా కదం తొక్కాలి

**– మహా ప్రదర్శనకు మాజీ సర్పంచులు డప్పుల బహూకరణ**



**యాచారం, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలీ మహేష్ ఆధ్వర్యంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహా ప్రదర్శనకై విస్తృత ప్రచారంలో బాగంగా భారీ సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అద్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈ నెల 7 న వేయి డప్పులు లక్ష గొంతులు మహా ప్రదర్శనకి ‘మన డప్పు మన పాట’ అన్న నినాదంతో మాదిగలంతా ఇసుక రేణువుల్లా పెద్ద ఎత్తున తరలాలని ఆ నాయకులు అన్నారు. లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహా ప్రదర్శనకై మాజీ సర్పంచ్‌లు శ్రీధర్ రెడ్డి, మారోజు కలమ్మ శ్రీనివాస్ యాచారం మాదిగలకు 32 డప్పులు సమకూర్చారు. అనంతరం వర్గీకరణకు మద్దతుగా మాట్లాడారు. మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం న్యాయమైనదే అన్నారు. సహాయ కార్యదర్శి మస్కు శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు మస్కు మహేందర్ జోగు అంజయ్య, జోగు మహేష, మస్కు మహేందర్ తదితరులు ఉన్నారు.

# వైభోవోపేతంగా గణేష్ దేవాలయంలో బ్రహ్మోత్సవాలు

**– బ్రహ్మోత్సవాలలోన్ పాల్గున్న భక్తులు ..**

**సికంద్రాబాద్ /కంటోంమ్నెట్ .. 1(ప్రజా జ్యోతి )**



బోయినపల్లి భవన కాలనీలో గల గణపతి దేవాలయం 27వ వార్షిక బ్రహ్మోత్సవాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహాగణపతి పూజ కలశ స్థాపన తో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు శనివారం సాయంత్రము శివ పార్వతుల కళ్యాణం, పురాహుహుతితో ముగిసాయి, బ్రహ్మోత్సవాల ముగిపు వేడుకలకు పుష్పగిరి మహా సంస్థానం శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య శ్రీమత్ అభినవవోద్దండ విద్యా శంకర భారతి స్వామి ఫల్గుణి చివరి రోజు చేపట్టిన పూజా కార్యక్రమాలలో శ్రీ గణేశ పంచామృత అభిషేకం, గణేశహవనం బలి ప్రధానం పూర్ణాహుతి, ప్రవచనం, అనంతరం శివ పార్వతికల్యాణ మహోూత్సవం, కార్యక్రమాలను నిర్వహించారు, పిల్లలకు చిన్న తనము నుండి భక్తి భావాలను పెంపొందించాలని భక్తులకు సూచించారు, ఈ ఉత్సవాలను తిలకించడానికి బోయినపల్లి చుట్టూ ప్రక్కల ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యక పూజలో ఫల్గుణి భక్తని చాటుకున్నారు అనంతరం ఆలయ కమిటీ తీర్ధ ప్రసాదాలు అన్న ప్రసాదాల వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు కంటోంమ్నెట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు బానుక నర్మద మల్లికార్జున్ తదితరులు పాల్గున్నారు

# ఎస్సీ వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదు



**– ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ**
**– వేయి గొంతులు లక్ష డప్పుల సన్నాహక సభ**
**– సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీ, డప్పుల పంపిణీ**
**– డప్పుల్ని పంపిణీ చేసిన బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి**

**యాచారం, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):**



30 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు ఎమ్మార్పిఎస్ న్యాయ పోరాటం చేస్తుందని, ఎస్సి వర్గీకరణకై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా కొంత మంది స్వార్థపరులు అడ్డుపడుతున్నారని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ మండిపడ్డారు. ఈనెల 7న హైదరాబాద్లో జరగనున్న వేయి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన జయప్రదానికై నందివనపర్తి లో శుక్రవారం రాత్రి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సన్నాహక సభ, ర్యాలీ, ఇంటింటికి డప్పుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సభకు ముందుగా బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ప్రతి ఇంటికి ఒక్కో డప్పు చొప్పున 150 డప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవిందు నరేష్ మాదిగ మాట్లాడారు. ఎస్సి వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదని 59 కులాలకు సమాన వాటా కావాలని అడుగు తుంటే కొందరు రాజకీయ పబ్బం గడుపుకునేందుకు అడుగు అడుగున అడ్డుతగులు తున్నారని అవేదన వ్యక్తం చేశారు. మహా ప్రదర్శనకు మాదిగలంతా డప్పులు వెంట పెట్టుకొని కళారూపాల ద్వారా అసం ఖ్యాకంగా పాల్గొనా లని పిలుపునిచ్చారు. అనంతరం బిఎన్ ఆర్ ట్రస్టు చైర్మెన్ బిలకంటి శేఖర్ రెడ్డి మాట్లాడారు. ఎస్సి వర్గీకరణ న్యాయమైన కోరిక తప్పక జరుగుతుందని ఇందుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్య క్రమములో విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగ య్య, కొంగళ్ళ జోగిరెడ్డి, మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి, ప్రధాన కార్యదర్శి పంది సుదాకర్, సీనియర్ నాయకులు ముచ్చర్ల వెంకట్ రమణ, నియోజకవర్గ ఇంచార్జీ సిద్దపురం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధులకు తరగతి గదిలోనే ఉజ్వల భవితకు పునాది

**– మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**

**– జగన్ గూడలో ఘనంగా అక్షర స్కూల్ 10వ వార్షికోత్సవం**

**శామీర్ పేట్, ఫిబ్రవరి 01,(ప్రజాజ్యోతి**




ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే పాఠాలు భవిష్యత్తు కోసం బాటలు పడతాయని, విద్యార్థులకు తరగతి గదిలోనే ఉజ్వల భవితకు పునాదులు పడతాయని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. శనివారం మూడు చింతలపల్లి మండలం జగన్ గూడ గ్రామం లోని అక్షర స్కూల్ 10వ వార్షికోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయుడు బోధించే పాఠాలను శ్రద్ధగా విని భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని ఆకాంక్షించారు. విద్యార్థులంతా కష్టపడి చదివి తల్లిదండ్రు లకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. పదవ వార్షికోత్సవం జరుపు కుంటున్న అక్షర స్కూల్ యాజమాన్యానికి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో DCMS వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, విశ్వ కంపెనీ అధినేత ఎర్ర నర్సింగ్ రావు, ఆస్పిరో కంపెనీ సీఈఓ సతీష్ రెడ్డి, నాయకులు యూసుఫ్, జాఫర్, ఆదిల్, విష్ణు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టెలికాం వనరుల అక్రమ వినియోగాన్ని ఛేదించడం

**– టెలికాం శాఖ, AP LSA హైదరాబాద్**

**1 ఫిబ్రవరి, ప్రజాజ్యోతి, 2025**

గౌరవనీయ కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా డైనమిక్ నాయకత్వంలో టెలికాం శాఖ సైబర్ మోసాలు మరియు డిజిటల్ స్కామ్‌ను అరికట్టడానికి చురుగ్గా పనిచేస్తోంది. గౌరవనీయ మంత్రి దార్శనికతకు అనుగుణంగా, DoT ప్రధాన కార్యాలయంలో మరియు ఫీల్డ్ యూనిట్లలో ఇంటెలిజెన్స్ యూనిట్ (DIU) బలోపేతం చేయబడుతోంది. డిజిటల్ మోసాలను తగ్గించడానికి టెలికాం వనరుల అక్రమ మరియు మోసపూరిత వినియోగాన్ని గుర్తించడానికి హైదరాబాద్ లోని DoT బృందం డేటాను మరింత విశ్లేషిస్తోంది. తెలంగాణ పోలీసుల తో టెలికాం శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో రెండు సిమ్ బాక్స్‌లను స్వాధీనం చేసుకున్నారు. సోషల్ ఇంజనీరింగ్, ఆర్థిక మోసాలు మరియు అయాచిత వాణిజ్య కమ్యూనికేషన్ వంటి చట్టవిరుద్ధ కార్య కలాపాల కోసం మోసగాళ్ళు సాధారణంగా సిమ్ బాక్స్‌లను ఉపయోగి స్తారు. ఇది దేశానికి ఆదాయ నష్టాన్ని కలిగిస్తుంది మరియు అమాయక టెలికాం వినియోగదారులకు ఇబ్బందులను కలిగిస్తుంది. దేశ విద్రోహ శక్తులు కూడా కొన్నిసార్లు ఈ చట్టవిరుద్ధ పద్ధతులను ఉపయోగిస్తు ంటాయి. వోడాఫోన్ ఐడియా యొక్క పాయింట్ ఆఫ్ సేల్ ఏజెంట్లలో ఒకరు 500 VIL సిమ్‌ల మోసపూరిత అమ్మకంలో పాల్గొన్నారు. సిమ్ సేకరణ కోసం సమర్పించిన పత్రాల ప్రామాణికత అనుమానాస్పదంగా ఉంది మరియు ప్రస్తుతం ధృవీకరణ లో ఉంది. ఈ సిమ్‌లను నమోదు కాని/అక్రమ టెలి మార్కెటర్లకు సరఫరా చేస్తున్నారని మరియు సిమ్



బాక్స్‌లను బల్క్ SMS లను పంపడానికి ఉపయోగిస్తున్నట్లు కనుగొన బడింది. అనుమానిత కస్టమర్లు మరియు POS ఏజెంట్‌పై FIR నమోదు చేయబడింది. అదనంగా, రెండు 512-స్లాట్ సిమ్ బాక్స్‌లు మరియు 130 సిమ్‌లను స్వాధీనం చేసుకున్నారు. POS ఏజెంట్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు మరియు ఈ సిమ్‌ల మూలాన్ని తెలుసుకోవడానికి తదుపరి దర్యాప్తు జరుగుతోంది. తెలంగాణ పోలీసుల అధికారుల చురుకైన మద్దతుతో ఈ ఆపరేషన్ సాధ్యమైంది.

# పఠనాసక్తి పెంపొందించడానికే క్విజ్ పోటీలు

**– జ్ఞాన సరస్వతి ఆలయ ఫౌండర్ సదా వెంకట్**

**– భగవద్గీత శ్లోకాలు, శతక పద్యాలు, రామాయణంపై క్విజ్**

**యాచారం, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):**

విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగివున్న పఠన నైపుణ్యాలను వెలికితీసేందుకై భగవద్గీత శ్లోకాలు, శతక పద్యాలు, రామాయణం పై క్విజ్ పోటీలు నిర్వహించామని జ్ఞాన సరస్వతి ఆలయ ఫౌండర్ సదా వెంకట్ అన్నారు. శ్రీ శ్యామల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నందివన పర్తిలో శనివారం జ్ఞాన సరస్వతి ఆలయంలో నిర్వహించిన రామాయణ భగవద్గీత శతక పద్యాలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో 18 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో విద్యార్థులు అత్యద్భుతమైన సమాధా నాలతో పాటు శ్లోకాలు, పద్యాల పఠనం వీక్షకుల్ని అబ్బురపరిచాయి. మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించగా శతక పద్యాల వ్యక్తిగత విభాగంలో అనంత లక్ష్మి (ప్రుడమి స్కూల్, యాచారం) కీర్తన (కేజీబీవీ, ఇబ్రహీంపట్నం) ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించారు. భగవద్గీత వ్యక్తిగత విభాగంలో సాయిశ్రీ (ఏడుమర్ట్ స్కూల్, హయత్ నగర్), అనంత లక్ష్మి (ప్రుడమి స్కూల్, యాచారం), ప్రథమద్వితీయ బహు మతులు పొందగా రామాయణం విభాగంలో గ్రూపుల వారీగా నిర్వహిం



చగా తెలంగాణ మోడల్ స్కూల్ ఆరుట్ల, గౌతమి విద్యాలయం నందివన పర్తి ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నాయి. రామాయణ భగవద్గీత మహాభారత శతక పద్యాల పఠనాసక్తితోపాటు వాటి ఆవశ్య కతను పెంపొందించడానికే విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించినట్లు వెంకట్ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంఈఓ పాండురంగారెడ్డి, మంచాల ఎంఈఓ రాందాస్ , జడ్జిలుగా విశ్రాంత హెచ్చెం పప్పు నాగేశ్వర్ రావు, ఆలయ సమన్వయ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల రూపకల్పన బడ్జెట్లో లేదు నగేష్ నాయక్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):**

దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో, ఉద్యోగ కల్పనకు సంబంధించి బడ్జెట్‌లో ఎటువంటి ప్రతిపాదనలు కనిపించలేదు. ఉపాధి కల్పించే పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి పెట్టలేదు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాల గురించి చర్చ ముగిసినట్లు కనిపిస్తోంది.దేశవ్యాప్తంగా రైతులు కొంతకాలంగా కనీస మద్దతు ధర కోసం ఆందోళన చేస్తున్నప్పటికీ, రైతులకు కనీస మద్దతు ధరపై ఎటువంటి కదలిక లేదు. అంతా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ మాత్రమే.మరీ ముఖ్యంగా, తెలంగాణకు ప్రత్యేకంగా ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు లేవు. 8 మంది బిజెపి ఎంపీలు మరియు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ, తెలంగాణ అభివృద్ధికి అదనపు పైసా కూడా తీసుకురాకపోవడం దురదృష్టకరం. మెట్రో విస్తరణ, భవిష్యత్ నగర నిర్మాణం, నైపుణ్య విశ్వవిద్యాలయం స్థాపన, క్రీడా విశ్వవిద్యాలయం, మూసివేసిన నదీ తీర అభివృద్ధి వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు కేంద్రం తన బడ్జెట్‌లో కనీస మద్దతును ప్రకటించక పోవడం దురదృష్టకరం. శనివారం ప్రకటించిన 50.65 లక్షల కోట్ల బడ్జెట్‌లో తెలంగాణ వాటా ఎంత రాష్ట్ర బిజెపి ఎంపీలు ప్రజలకు ఏమి సమాధానం చెబుతారు. వారు ప్రజల మధ్య ఎలా కదులు తారు తన ప్రభుత్వం కూలి పోకుండా కాపాడుకోవ దానికి తన మిత్ర దేశాలను మచ్చిక చేసుకోవడానికి బీహార్, ఏపీ వంటి రాష్ట్రాల కు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటిస్తున్నాడు.అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందినప్పుడు దేశం అభివృద్ధి చెందిందని మోడీ ప్రభుత్వానికి గుర్తుండకపోవడం విచారకరం. అని అని మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ నగేష్ నాయక్ అన్నారు.



## ఇహ పర లోక సాఫల్యం కొరకు విద్యార్థులకు, యువత కు అధ్యాత్మిక చింతన అవసరం



**సిద్దిపేట ప్రజాజ్యోతి:**

ఇహ పరలోక సాఫల్యం కొరకు విద్యార్థులకు, యువత కు అధ్యాత్మిక చింతన అవసరమని సిద్దిపేట జామియా నిజమియా మదర్స ముఫ్తీ కరీమోద్దిన పటేల్, జామియా నిజమియా హైదరాబాద్ ప్రముఖులు సూచించారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ఆర్ ఎస్ మెట్రో గార్డెన్ లో మదర్స విద్యార్థులకు ఇస్లాం బోధనలపై పరీక్ష లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు పల్లగొన్న ట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ యువత పెడ దారిన పట్టకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు ఆధ్యాత్మిక చింతన అవసరం అన్నారు. కార్య క్రమంలో యతిల్ హాఫీజ్ ముదస్సర్ ఆలం, సయ్యద్ అఫ్సర్ ఐద్రుద్దీన్, అల్-మస్జిద్ అసోసియేషన్ సిడి పీట్ ఉపాధ్యక్షుడు, ఖవాజా అబ్దుల్ గఫార్ పటేల్ వసీం పటేల్ ఖియాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి చిత్రపటాలకు పాలాభిషేకం



**చేర్యాల ప్రజాజ్యోతి :**

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నిధులు మంజూరు చేస్తే తానే చేశానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గు చేటని చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి, మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి విమర్శించారు. శనివారం తాడూరు గ్రామంలో కమలాయపల్లి, చిట్యాల, తాడూరు గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు రోడ్లకు నిధులు మంజూరు చేయడం పట్ల జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. చేర్యాల మాజీ ఎంపీపీ బోడిగె నర్సింహులు గౌడ్, కాంగ్రెస్ సేవాదళ్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ బోడిగే మహేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందీగ రాకేష్ కృష్ణ, చేర్యాల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వంగ జయరెడ్డి, దాసరి కళావతి, తోళ్ల రాజేశ్వరి, ముస్త్యాల యాదగిరి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కర్ర సంతోష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు బైరగొని భాను, బైతి శ్రీనివాస్, సింగపాక కుమార్, శేవెల్ల రాజయ్య, వజ్రోజు శంకర చారి, కొల్పుల యాదగిరి, భూమని బాలరాజు, కొల్పుల రాజేష్, మేడిచేలిమి రాకేష్, బుడిగే , అంబాల బుచ్చి రాములు, నర్ర అంజి రెడ్డి, ఎండి. తాహేర్, ఈరి రాజలింగం, ఈరి లింగం, మహేష్, నర్సింహులు, రాజు, వెంకట్, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 01:

శివ్వంపేట మండలం శభాష్ పల్లి గ్రామానికి చెందిన జోడు వెంకటేష్, రంగపల్లి నారాయణ, షేక్ హుస్సేన్, మస్కూరి సాయిలు, అనారోగ్యంతో మరణించడం జరిగింది, సన్నిహితుల ద్వారా విషయం తెలుసుకున్న పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి, తన సొంత నిధుల నుండి ఒక్కొక్కరికి 5000 చొప్పున 20000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో అయ్యగారి యాదగిరి, జోడు సత్య నారాయణ, అయ్యగారి నర్సింలు, అయ్యగారి ప్రశాంత్, షాదుల్లా, గంట నర్సింలు, గంట షాదుల్, అయ్యగారి ఆంజనేయులు, అయ్యగారి బాలు, తదితరులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## 12 లక్షల ఆదాయం పన్ను రద్దు పై హర్షం

–బిజెపి సీనియర్ నాయకులు వార్ల ఆంజనేయులు

పరిగి, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):



బడ్జెట్‌లో ఉద్యోగులకు కేంద్రం భారీ ఊరట కల్పించిందని బిజెపి సీనియర్ నాయకులు వార్ల ఆంజనేయులు అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ 2025 – 26 లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్య తరగతి ప్రజలకు, ఉద్యోగులకు పన్ను రద్దు చేస్తున్నట్టు బడ్జెట్‌లో ప్రకటించడం హర్షణీయం అని అన్నారు. అదేవిధంగా రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి 3 లక్షల నుండి 5 లక్షల వరకు కేంద్ర ప్రభుత్వము పెంచిందని అలాగే షెడ్యూల్ మహిళలకు తక్కువ వడ్డీకే 2 కోట్ల వరకు రుణాలను ప్రకటించిన బడ్జెట్‌లో ఉద్యోగుల తోపాటు మహిళలు రైతులలో కూడా ఆనందం నెలకొని వుందని అన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

–రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారీ

తాండూర్ ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి :



తాండూర్ మండల పరిధిలోని జినుగుర్తి గేట్ సమీపంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలను రాష్ట్ర ఆదర్శ పాఠశాల అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారీ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. వచ్చే నెలలో జరగనున్న వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఇప్పటినుండే సిద్ధం కావాలన్నారు. విద్యార్థులకు కావలసిన పుస్తకాలు స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉండేలాగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నేత నవీన్ గుప్త

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 01



నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో జరుగుతున్న సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా ఏడవ రోజు జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా రామచంద్రపురం వర్సెస్ సుల్తాన్ లెవెన్ నర్సాపూర్ జట్ల మధ్య మ్యాచ్ ను శివ్వంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,ముఖ్యఅతిథిగా హాజరై శనివారం నాడు టాస్ వేసి ప్రారంభించడం జరిగింది. టోర్నమెంటు నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన నవీన్ గుప్తా మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు తప్పకుండా విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నర్సాపూర్ లో సీఎం కప్ క్రీడలు నిర్వహించడం గొప్ప విషయం అని ఆయన అభిప్రాయపడ్డారు. క్రీడాకారులకు తమ వంతు సహకారం తప్పకుండా అందిస్తామని ఆయన అభిప్రాయపడ్డారు .ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ ,ఇసారపు రాజు గౌడ్, కమలయ్య గారి వెంకటేష్, బిజిలిపురం సత్తయ్య, షేక్ అలీ, మెతుకు మల్లేష్, వర్రె మహేష్ యాదవ్, కమ్మరి ఆచారి, తదితరులు ఉన్నారు.

## శ్రీగురుపీఠంలో ప్రత్యేక పూజలు స్వామివారికి శ్రీ గురు పీఠం చారి టబుల్ ట్రస్ట్ చైర్మన్

– హై కోర్ట్ సీనియర్ న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 01:



మండలంలోని గూడూరు గ్రామంలో స్వర్గీయ జిన్నారం పెద్దగోని లింగయ్య గౌడ్, అంజమ్మ స్మారకార్థం శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ,హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీగురు పీఠంలో శ్రీదత్త భగవానునికి శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ శనివారం శ్రీగురు పూజ, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, షిరిడీ సాయినాథునికి మధ్యాహ్నం హారతి కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడ భక్తిభావం కలిగి ఉండి, ఆధ్యాత్మికతో పరుల సేవలో ముందుండాలని ఆయన అన్నారు. ప్రత్యేక పూజలలో ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని సూర్యంకుమార్ గౌడ్, నోముల హన్మంతు గుప్త,కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, వంజరి కొండల్,బల్యంపేట భాస్కర్,విశ్వశ్రీ లా ఛాంబర్స్ సీఏఓ లిఖిత, రాజేందర్ రెడ్డి,బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

– జీవన్గి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహాదేవప్ప

– ఉపాధ్యక్షులు రవికుమార్ అరుణ్ కుమార్

బషీరాబాద్ ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి



బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో శుక్రవారం రోజు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంజిలప్ప, బాలకృష్ణ, భీమప్ప, నర్సింలు, ప్రభాకర్, గోపాల్ నర్సింలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జీవన్గి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈ మహాదేవప్ప, ఉపాధ్యక్షుడు ఆర్ రవికుమార్, ఈ అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి పరశురాం, కార్యదర్శి టి రాజు, సహాయ కార్యదర్శి పి వీరేశం అధికార ప్రతినిధి ఈ రాధాకృష్ణ , ప్రచార కార్యదర్శి కే మధు, కార్యనిర్వాహక సభ్యులు, రవి, మొగులప్ప లక్ష్మీకాంత్ రాజు నర్సింలు రమేష్ , కమిటీ సభ్యులు నరేష్ రాజు కమలాకర్ శ్రీనివాస్ రాములు రాజు పద్మప్ప జీవన్ అంజిలప్ప మల్లప్ప సంజీవ ముకుంద నరేష్ నర్సింలు మధు రవి మధు బసప్ప వీరప్ప నాగప్ప కిష్టప్ప బాబు జగ్జీవన్ విశ్వనాథ్ నర్సింలు కల్లప్ప రాజు గంగప్ప కల్లప్ప మధు మహేష్ రాములు శ్రీకాంత్ మహేష్ బాలు ఆనంద్ కుమార్ బసంతప్ప మొగులప్ప దస్తప్ప లను ఏకగ్రీవ గ్రామపెద్దలసమక్షంలో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మహాదేవప్ప, రవి అరుణ్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ పెద్దలకు ధన్య వాదాలు, లక్ష డబ్బులు వేయి గొంతుకలు చలో హైదరాబాద్ 7న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అన్నారు. మాపై నమ్మకం తో ఎమ్మార్పీఎస్ గ్రామ సంఘం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు కాబట్టి మా వంతు శాయ శక్తులుగా సంఘానికి పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు

మొయినాబాద్ ఫిబ్రవరి 01( ప్రజా జ్యోతి )



బిజెపి పార్టీ సినియర్ నాయకులు కజర్ల ప్రకాష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొయినాబాద్ బిజెపి నాయకులు కార్యకర్తలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తారు. కంజర్ల ప్రకాష్ జన్మదిన వేడుకలు తెలియజేసిన వారు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె. ఎస్. రత్నం , సన్ వల్లి ప్రభాకర్ రెడ్డి గారు, మోర నర్సింహా రెడ్డి గారు, వేంకటేష్ రెడ్డి , డాక్టర్ వైభవ్ రెడ్డి , ఎల్గాని వెంకటేష్ గౌడ్, అతపురం శ్రీనివాస్ గౌడ్, సుధీంద్ర శర్మ, మొయినాబాద్ బిజెపి మండలం అధ్యక్షుడు మాధాపురం శ్రీకాంత్, లక్ష్మీపతి యాదవ్, కిషన్, రత్నం, బట్టు జ్ఞానేశ్వర్, అశోక్ యాదవ్, ప్రశాంత్ గౌడ్, డాక్టర్ అల్లం సాయి కిరణ్ గౌడ్, మల్లేష్ గారు , శ్రీనాథ్, జగన్ మోహన్ మరియు ఇతర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ అంకెల గారడి లాగా ఉంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్

మెదక్ కొల్చారం (ప్రజాజ్యోతి )



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ లాగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ ఎద్దేవా చేశారు. బడ్జెట్ రైలుకు అనేక ఇంజన్లు ఉన్నాయని దీంతో అది కాస్త పట్టాలు తప్పిందని అన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం పేదరికం నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలు ఉండటంతో పాటు రోడ్లు నీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. నిరుద్యోగులు మహిళలు ఇలా అన్ని రంగాల వారికి మరోసారి కేంద్ర బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కేవలం బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి బడ్జెట్లో పెద్దపీట వేయడం కచ్చితంగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని అన్నారు. మెదక్ జిల్లాలో రైలు రోడ్ల నిర్మాణానికి ఉపాధి రంగాల ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశంలో అధిక జనాభా కలిగి ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడితే తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయనుకుంటే బిజెపి ప్రభుత్వం ప్రజలను మళ్లీ చీకటి లోకి నెట్టేలా బడ్జెట్ ఉందని అన్నారు. ఎన్నడూ లేనిది వ్యవసాయ రంగాలపై రైతులపై కేంద్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తున్నదని అన్నారు. ఈ బడ్జెట్ సంపన్నులకు కొమ్ముకాసేలా ఉందని విమర్శించారు.

# ప్రభుత్వ బడిలో.. పంతుళ్ళ కొరత



- ఉపాధ్యాయులు లేక బావిభారత పౌరుల భవిష్యత్తు ప్రశ్నార్థకం
- విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసిన విద్యాశాఖ అధికారులు
- ప్రధానోపాధ్యాయుడే,కర్త,కర్మ,క్రియ విధి నిర్వహణ
- విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు న్యాయం జరిపించాలని తల్లిదండ్రులు..!

నర్సాపూర్,కౌడిపల్లి(ప్రజాజ్యోతి)

ప్రభుత్వ బడులను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ప్రభుత్వం పదే పదే ఘంటాపదంగా చెబుతున్న అది ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు.ప్రభుత్వ ప్రకటనల ఉత్సాహం తో ప్రభుత్వ బడుల్లో చేరుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు చదువు పట్ల నిరాశే మిగులుతుంది.ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తమన్న తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కౌడిపల్లి మండలం వెంకటాపూర్ ఆర్ లో గల ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ఉపాధ్యా యులు లేకపోవడంతో భావి భారత పౌరుల భవిష్యత్తు ప్రశ్నా ర్థకంగా మారింది. పాఠశాలలో మొత్తం 30 మంది విద్యార్థులు విద్యన భ్యసిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య కు తగ్గట్టుగా ఉపాధ్యాయులు లేకపోవడంతో, ప్రధానోపాధ్యా



యుడే కర్త,కర్మ,క్రియ అనే రీతిలో విద్యార్థినీ, విద్యార్థులకు రోజువారి హాజరు పట్టికను నమోదు చేస్తూ పాటలు బోధిస్తున్నాడు. దీంతో ప్రధానోపాధ్యాయుడిపై భారం పెరగడం తో తాము విద్యార్థులకు సరైన న్యాయం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశాడు.కౌడిపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్నదని,విద్యార్థులు తక్కువగా ఉండి,ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్న ఇతర పాఠశాలల నుండి సిబ్బందిని ఇక్కడకు రప్పిస్తే విద్యార్థులకు సరైన న్యాయం జరుగుతుందని అందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఎంఇఓ బాలరాజు వివరణ- చరవాని ద్వారా ఎంఇఓ బాలరాజు ను సంప్రదించగా ఆయన మాట్లాడుతూ వీలైనంత తొందరలో విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా ఉపాధ్యాయ ులను సోమవారం వరకు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## ఉపాధి హామికి మొండి చెయ్యి డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి):



ఉపాధి హామీకి మొండి చెయ్యి కేంద్ర బడ్జెట్ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకానికి మళ్ళీ మొండి చెయ్యి చూపి కూలీలను దగా చెసిందని .దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామి పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగమే ఒక్క రూపాయి పెంచలేదన్నారు. 2024-25 బడ్జెట్ లో ఉపాధి హామీకి గత బడ్జెట్లో కేటాయించిన 86,000 వేల కోట్ల మాత్రమే కేటాయించారన్నారు.. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ లో గత సంవత్సరంలో చెల్లింపు లకు పొగా మిగిలేది చాల తక్కువ గానె వుంటదన్నారు. దేశ వ్యాప్తంగా 740 జిల్లాల్లో,7,186,,927 గ్రామాలలో 14.55 కోట్ల ఉపాధి హామి జాబ్ కార్డు కలిగిన కుటుంబాల కు ఇ బడ్జెట్ వల్ల పనుల కల్పించలేక అర్ధాకాలికి గురి కాకతప్పదన్నారు.ప్రతి కుటుంబానికి సంవత్సరం లో 100 రోజుల పనిదినాలకు కేవలం 41 రోజులు మాత్రమే కల్పించి ఉపాధి హామి చట్టాన్ని కేంద్రం ఉల్లంఘిస్తు ఎత్తివేతకు కుట్ర చేసుందన్నారు. బడ్జెట్ ను సవరించి 3లక్షల కోట్లు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి పది వేల కోట్లు కేటాయించాలన్నారు. ప్రస్తుతం కూలీలకు అమలవుతున్న రెండు లక్షల ప్రమాద భీమాను పది లక్షలకు పెంచాలని రైతు భీమా లాగా కూలీ భీమా పథకం అమలు చేయాలనిడిమాండ్ చేశారు.

## విద్యార్థులెందరినో క్రీడాకారులుగా తీర్చిదిద్దారు

- రాష్ట్ర పిడి, పిఈటిల సంఘం ప్రధాన కార్యదర్శి సాబేర్
- పిఈటి రేణుక పదవీ విరమణ కార్యక్రమం



యాచారం, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):

పిఈటి రేణుక 40 ఏళ్లుగా విద్యార్థులకు సేవలు అందించి క్రీడా నైపుణ్యం గల క్రీడాకారులుగా రూపొందించారని రాష్ట్ర పిడి, పిఈటి సంఘం ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్ అన్నారు. జడ్పీ హైస్కూల్ రంగాపూర్ లో రేణుక పదవి విరమణ కార్యక్రమంలో సాబేర్ పాల్గొన్నారు. క్రమ శిక్షణకు, సమయ పాలనకు, నిజాయితీకి, నిరాడంబరతకు రేణుక నిదర్శనం అని తను ఏంతో మందికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని అన్నారు. రేణుక మాట్లాడారు. పదవి విరమణ పొందటం చాలా బాధగా ఉందని, తన సర్వీస్ లో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో పలువురు అధికారులు టీచర్లు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ లో బేటీ - బచావో బేటీ పడావో కార్యక్రమం



సిర్గాపూర్ ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో శనివారం నాడు ప్రభుత్వం చేపడుతున్న భేటీ బచావో - బేటీ పడావో అనే కార్యక్రమం జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధి నర్సింలు, అంగన్వాడీ టీచర్లు పార్వతి, పుష్పలత బాలికలకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. 6-10వ తరగతి వరకు చదువుతున్న బాలికలు పాల్గొన్నారు. వారు మేట్లడుతూ...చదువుతో దేనినైనా జయించ వచ్చుని, చదువే లక్ష్యం, చదువే గమ్యంగా సాగాలని సూచించారు. మంచి పోషక ఆహారం తీసుకోవాలని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా సెల్ ఫోన్ జాగ్రత్తగా వాడుకోవాలని, మంచి స్నేహం చేయాలని అనేక విషయాలను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో (పాఠశాల ప్రధానోపాధ్యాయులు) నాగారం శ్రీనివాస్, లక్ష్మణ్, నిర్మల, సంతోష్ కుమార్ పీడీ, మధుకర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ పుష్పలత, పార్వతిలు పాల్గొని అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు.